


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 13 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 172

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ పాడ్యమి పూర్తి, చిత్త రా.7.41 వర్జ్యం రా.1.54 నుంచి 3.40 వరకు

రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.21 వరకు

## వక్ఫ్ ఆందోళనలు
# హింసాత్మకం

- రక్త సిక్తంగా మారుతున్న బెంగాల్ • ముగ్గురు మృతి, పలువురికి గాయాలు • తండ్రి కొడుకులను నరికి చంపిన నిరసనకారులు • గాయపడ్డ 18 మంది పోలీసులు • కేంద్ర బలగాలను మొహరించాలని కోర్టు ఆదేశం




6లో

వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిర్వహిస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా ముర్షిదాబాద్ ప్రాంతంలో హింస పెరిగింది. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించినట్లు పోలీసులు శనివారం తెలిపారు. నిరసనకారులు ఇద్దరు తండ్రికొడుకులను నరికి చంపారు. ముస్లిం మెజారిటీ ఉన్న ముర్షిదాబాద్‌లో శుక్రవారం జరిగిన హింసాకాండకు సంబంధించి 118 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మృాఎతుల్లో ఇద్దరు ఘర్షణల్లో మరణించగా, ఒకరు కాల్పుల్లో మరణించినట్లు లా అండ్ ఆర్డర్ డీజీపీ జావేద్ షమీమ్ తెలిపారు. శుక్ర, శనివారాల్లో హింసాత్మక దాడులు ఎక్కువ కావడంతో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జంగిపూర్‌లో కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశించింది. మరోవైపు, వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ త్రిపురలో ఉనకోటి జిల్లాలో జరిగిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో 18 మంది పోలీసులు గాయపడ్డారు.

## సీతారామ కళ్యాణంలో పాల్గొనడం
# మన అదృష్టం

- మీ భక్తిని చూసి ఆకర్షితుడినయ్యాను • వొంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం • కొండలపై ఆయుర్వేద మొక్కల పెంపకం • తిరుమలలో గోవింద నామం మాదిరిగా వొంటిమిట్టలో 'జై శ్రీరామ్' నినాదమే ప్రతిధ్వనించాలి • వొంటిమిట్టలోనూ త్వరలో అన్నప్రసాదం ప్రారంభం • శ్రీరాముడు పవిత్ర కుటుంబ సంబంధాలకి ఆదర్శం • శ్రీరాముని వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి • రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



2లో

కడప జిల్లాలోని వొంటిమిట్టలో జరిగిన భవ్యమైన సీతా రామ కళ్యాణ మహోత్సవం ముగిసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, శ్రీరామ రాజ్యాన్ని మళ్ళీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలందరూ శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలని ఆకాంక్షించారు. కళ్యాణ వేదిక వద్ద జరిగిన ఈ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించడం ప్రతి ఒక్కరికీ అదృాఎష్టంగా పేర్కొన్నారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో, తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని సీఎం అన్నారు.

## చైనా 85 వేల వీసాల
# విడుదల



6లో

- భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్
- పర్యటక రంగానికి ఊతం ఇచ్చేలా అడుగులు
- ఆ క్రమంలోనే ఇండియన్స్‌కు భారీ సంఖ్యలో వీసాల జారీ

## పపువా న్యూగినియాలో
# భూకంపం



6లో

పపువా న్యూగినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది.

# కాంగ్రెస్‌కు ఈడీ షాక్

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం • ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం • నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ • నేషనల్ హెరాల్డ్ కేసులో రూ.661 కోట్ల ఆస్తులు స్వాధీనం



6లో

కాంగ్రెస్కు సంబంధించిన నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ, ముంబయి, లఖ్నవూలో ఉన్న రూ. 661కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు రిజిస్ట్రార్లకు నోటీసులు పంపింది. ఈ మేరకు ఢిల్లీలోని హెరాల్డ్ హౌజ్, ముంబయిలోని బాంద్రా, లఖ్నవూలోని బిశ్వేశర్ నాథ్ రోడ్లోని మూడు ప్రాంతాలకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఈడీ పేర్కొంది.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ
# జూనియర్ కాలేజీలు

- ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం • పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల • ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత • మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు



2లో

ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగి ంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

## ఇంటర్‌లో ఎంజేపీ
# ప్రభంజనం

- సెకండ్ ఇయర్‌లో 98 శాతం • ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు • 1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత • 1,779 మంది ఉత్తీర్ణత • ఫలితాలపై మంత్రి సవిత హర్షం, అధ్యాపకులకు విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు



2లో

ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృాఎష్టించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## డాక్టర్ వృత్తి లాంటిదే
# జర్నలిస్ట్ వృత్తి



- 99 శాతం జర్నలిస్టులు పేదవారే • జర్నలిస్టులు వాస్తవాలు చెప్పండి • సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్. వెంకట రమణ

వివరాలు-2లో

## 27న బీసీల ధర్మ
# యుద్ధభేరి

- బీసీలతో పాటు కాంగ్రెస్ పార్టీకి • రాహుల్ గాంధీలకు వెన్ను పోటు పొడుస్తున్నడు • బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చెయ్, లేదంటే దిగిపో • రాజ్యాంగ సవరణ, 9వ షెడ్యూల్ పేరుతో బీసీలను వంచించే కుట్ర • బీసీ బిల్లుల పేరుతో బీసీ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది • బిసి జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్




వివరాలు-3లో

## ఆక్వా రైతుకు బాసటగా
# కూటమి ప్రభుత్వం

- మేత ధర కిలోకు రూ.4 తగ్గించేలా తయారీదారుల అంగీకారం • ధరపై ప్రభుత్వ నియంత్రణ • కొనుగోలుదారులు సిండికేట్ కాకుండా చర్యలు • రెవిన్యూ అధికారుల పర్యవేక్షణ



2లో

ఆక్వా రంగంపై ఆధారపడిన లక్షలాది రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని భారీగా పెంచేసిన నేపథ్యంలో ఎగుమతులు జరగక ఇబ్బందులు పడుతున్న వేళ రొయ్యల రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
13 ఏప్రిల్ 2025





# జగన్ భద్రతపై కేంద్రం బాధ్యత తీసుకోవాలి : పేర్ని నాని

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డ్రామాలు ఆడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మించిన వారు రాజకీయాల్లో ఎవరూ లేరని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్‌లో రాజమండ్ర జైలుకు వెళ్ళినప్పుడు చంద్రబాబు ఎన్ని డ్రామాలు ఆడారో మరిచిపోయారా అని ప్రశ్నించారు. రామగిరిలో వైయస్ జగన్ కు భద్రతను కల్పించలేకపోయిన ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చుకునేందుకు అవన్నీ డ్రామాలంటూ మాట్లాడటంపై తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు రాజమండ్ర సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు తనకు భద్రత కల్పించాలంటూ ఆడినవే అసలైన డ్రామాలని, జైలు పోలీసులు మినహా మరెవ్వరూ చంద్రబాబు ఉన్న గదుల వైపు వెళ్ళే అవకాశమే లేకుండా బందోబస్త్ ఉంటే, తనకు రక్షణ లేదంటూ గగ్గోలు పెట్టడం డ్రామా కాదా? జైలుకు వెళ్ళే వరకు ఆరోగ్యంగా ఉన్న చంద్రబాబు, లోనికి వెళ్ళగానే హటాత్తుగా అలర్జీ వచ్చిందని చేసినవి నాటకాలు కాదా? జైలులో చంద్రబాబు సత్యాగ్రహం చేస్తున్నారంటూ తెలుగుదేశం వారితో డ్రామాలు ఆడించడం మరిచిపోయారా? తన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందంటూ తన పార్టీనేతలతో అబద్దాలు చెప్పించారని తెలిపారు. వైయస్ జగన్ కి సినిమా యాక్టర్ల కన్నా ఎక్కువ ఆదరణ ఉంది. అధికారం కూటమి వద్ద ఉంటే, జనం మాత్రం జగన్ వద్ద ఉన్నారనే ఏడుపు కూటమి పార్టీలది. మాజీ సీఎం, నలభైశాతం ఓటు బ్యాంక్ ఉన్న జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత ఉన్న నాయకుడు వైయస్ జగన్ ప్రజల్లోకి వస్తున్నప్పుడు ఆయనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం చేతుల్లో ఉంది. ఇలా రెక్కలు తిరుగుతుండగా జనం హెలి కాప్టర్ వద్దకు ఎలా వెళ్ళగలిగారు? వారిని నియంత్రించాల్సిన బాధ్యత పోలీసు లకు లేదా? వారు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తే జనం హెలికాప్టర్ దగ్గరకు ఎలా వెడతారు? ఇవి కూటమి ప్రభుత్వం ఆడుతున్న డ్రామా కాదా? అని ప్రశ్నించారు.

# సీతారామ కళ్యాణంలో పాల్గొనడం మన అదృష్టం

● మీ భక్తిని చూసి ఆకర్షితుడినయ్యాను ● వొంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం ● కొండలపై ఆయుర్వేద మొక్కల పెంపకం ● తిరుమలలో గోవింద నామం మాదిరిగా వొంటిమిట్టలో 'జై శ్రీరామ్' నినాదమే ప్రతిధ్వనించాలి ● వొంటిమిట్టలోనూ త్వరలో అన్నప్రసాదం ప్రారంభం ● శ్రీరాముడు పవిత్ర కుటుంబ సంబంధాలకి ఆదర్శం ● శ్రీరాముని వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి ● రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





వొంటిమిట్ట, ఏప్రిల్ : కడప జిల్లాలోని వొంటిమిట్టలో జరిగిన భవ్యమైన సీతా రామ కళ్యాణ మహోత్సవం ముగిసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, శ్రీరామ రాజ్యాన్ని మళ్ళీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలందరూ శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలని ఆకాంక్షించారు. కళ్యాణ వేదిక వద్ద జరిగిన ఈ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించడం ప్రతి ఒక్కరికీ అదృష్టంగా పేర్కొన్నారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో, తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని సీఎం అన్నారు. తిరుమలలో గోవింద నామం ప్రతిధ్వనిస్తున్న విధంగా, వొంటిమిట్టలో జై శ్రీరామ్ నినాదమే మిన్నగా వినిపించాలి. రాష్ట్ర విభజన తర్వాత వొంటిమిట్టను ప్రధాన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ఈ ఆలయాన్ని దశాబ్ద కాలం క్రితమే టిటిడి కి ఇవ్వడమైనదన్నారు.

ఈ సంతోషకరమైన సందర్భంగా, తిరుమల మాదిరిగా వొంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలన్న నిశ్చయాన్ని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నాను, అని భక్తుల హర్షధ్వానాల నడుమ తెలిపారు. వొంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఇక్కడి కొండలపై ఆయుర్వేద మొక్కలను నాటనున్నట్టు తెలిపారు. అదేవిధంగా వొంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది 2047 నాటికి ప్రపంచంలో నంబర్ వన్ దేశంగా మారుతుంది అని సీఎం చెప్పారు. తర్వాత టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వొంటిమిట్టలో అన్నప్రసాదం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవితా, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో జే.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు

● ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం ● పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల ● ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత ● మంత్రి నారా లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు



అమరావతిః ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

**పదేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరుగుదల**

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత**

ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు**

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.

## డాక్టర్ వృత్తి లాంటిదే జర్నలిస్ట్ వృత్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నా మొదటి ఉద్యోగం జర్నలిస్టుగానే ప్రారంభించాను అని అన్నారు మాజీ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తయిన తర్వాత ఏం చేయాలో తెలియని సమయంలో ఒక తెలుగు దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా జాయిన్ అవుదామని వెళ్లానని తెలిపారు. తాను రాసిన ఒక నవలను వారికి చూపించానని.. సబ్ ఎడిటర్‌గా కాకుండా రిపోర్టర్‌గా వెళ్తావా అని అడిగితే వెళ్తానని చెప్పానని అన్నారు. కొన్నాళ్లపాటు విజయవాడ సిటీలో జర్నలిస్టుగా పనిచేసినట్లు చెప్పారు. అప్పట్లో ఇంత మంది జర్నలిస్టులు లేరన్నారు. విజయవాడలో మొత్తం 10 మంది జర్నలిస్టులు మాత్రమే ఉన్నారని చెప్పుకొచ్చారు. వినోదం, విజ్ఞానం, ఆనందం, హాస్యం అన్ని రకాలు జర్నలిస్టులు అందిస్తున్నారన్నారు. ఒక వృత్తిగాని, ఉద్యోగం గానీ చేసినప్పుడు సరైనటువంటి గౌరవం ఉండాలని తెలిపారు. వృత్తి పట్ల ఎలాంటి నిబద్ధతతో పనిచేస్తున్నామో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. ఇస్తున్నటువంటి వార్తలు గాని అంశాలు గాని ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెలుసుకోవాలన్నారు. జర్నలిస్ట్ మాట్లాడే ప్రతీ మాట ఒకర్ని కించపరిచేలా ఉండకూడదన్నారు. మనం ఇచ్చేటటువంటి వార్త వాస్తవాలకి దగ్గరగా, నిష్పక్షపాతకంగా ఉండాలని వెల్లడించారు. ఇప్పుడున్న పత్రికలు వాస్తవాలను రాయడం లేదని... ఊహించుకొని రాస్తున్నారన్నారు. మనము ఏ సబ్జెక్టుకు సంబంధించి జర్నలిజం అయితే దేని మీద రిపోర్టింగ్ చేస్తున్నమో దాని మీద పూర్తిగా అవగాహన ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఒకరిని మనం ఇంటర్వ్యూ చేసే ముందు వారి గురించి పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. అప్పట్లో పేపర్లో పెద్ద అక్షరాలతో వార్త వేస్తే ప్రజలు నమ్మేవారని.. ఇప్పుడు ప్రజలు వార్తలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు చాలా రకాల జర్నలిస్టు సంఘాలు ఏర్పడ్డాయని.. ఇన్ని రకాల జర్నలిస్టు సంఘాలు అవసరం లేదని.. అందరూ ఒకే తాటిపైకి ఒకే మాట మీద ఉండాలని సూచనలు చేశారు. జర్నలిస్టు ఉద్యోగం అంటే డాక్టర్ ఉద్యోగం లాంటిదని.. 24 గంటలు ఎక్కడ ఏ న్యూస్ వస్తుందో వాటి కోసం కష్టపడాల్సి వస్తుందన్నారు. 99 శాతం మంది జర్నలిస్టులు పేదవారే ఉన్నారని తెలిపారు. తక్కువ జర్నలిస్టులు మాత్రమే విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. జర్నలిస్ట్ అనేవారు జ్ఞానాన్నిపెంచుకుంటే బాగుంటుందని చెప్పుకొచ్చారు. పోటీ ప్రపంచంలో జర్నలిస్ట్ ఇంకొక జర్నలిస్టుని కించపరచుకుంటున్నారని.. అది మంచి పద్ధతి కాదన్నారు. మన గౌరవం మనమే తీసుకున్నట్టు అవుతుందని తెలిపారు. వీటన్నిటిని తెలుసుకొని జర్నలిస్టులు ముందుకు పోవాలని మాజీ సీజేఐ కోర్టు ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# ఇంటర్‌లో ఎంజేపీ ప్రభంజనం

● సెకండ్ ఇయర్ లో 98 శాతం ● ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు● 1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత ● ఫస్ట్ ఇయర్ 92.40 శాతం ఫలితాలు రాక ● మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది విద్యార్థులు హాజరు ● 1,779 మంది ఉత్తీర్ణత ● ఫస్ట్, సెకండియర్ కలిపి 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్ ● ఫలితాలపై మంత్రి సవిత హర్షం, అధ్యాపకులకు విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విధితమే. ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్సు సాధించాయి. ఈ ఏడాది మార్చి లో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్స ర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.

**2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్**

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్ లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

**ఇంటర్ సెకండ్ లో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్**

ఇంటర్ సెకండ్ ఇయర్ లో 18 కళాశాలలకు గాను 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల (బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇంటర్ లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

**రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.



**ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...**

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జేసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్ లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ ఫెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తరువాత స్థానాల్లో నిలిచాయి.

**మంత్రి సవిత అభినందనలు**

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్ లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు.

## ఆక్వా రైతుకు బాసటగా కూటమి ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆక్వా రంగంపై ఆధారపడిన లక్షలాది రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని భారీగా పెంచేసిన నేపథ్యంలో ఎగుమతులు జరగక ఇబ్బందులు పడుతున్న వేళ రొయ్యల రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంది. దీంతో రాష్ట్రంలో రొయ్యల రైతులకు ఊరట దక్కబోతోంది. రాష్ట్రంలో ఓవైపు అమెరికాకు ఎగుమతులు ఆగిపోయి రొయ్యల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయలో రొయ్యల మేత ధర తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంతో రొయ్యల తయారీ దారులతో సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వం. వారిని ధర తగ్గించేందుకు ఒప్పించింది. ఈ మేరకు రాష్ట్ర రొయ్యల మేత తయారీదారుల సంఘం అధ్యక్షుడు బీద మస్తాన్ రావు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో రొయ్యల మేత ధరల్ని కిలోకు 4 రూపాయల చొప్పున తగ్గిస్తున్నట్లు బీద మస్తాన్ రావు ప్రకటన చేశారు. దీంతో రొయ్యల రైతులు ఇకపై కొనుగోలు చేసే మేతపై ఈ మేరకు ధర తగ్గబోతోంది. ప్రస్తుతం ఎగుమతులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జోక్యంతో రొయ్యల మేత ధర తగ్గడం రైతులకు ఊరటనిస్తోంది. అమెరికాకు ఎగుమతుల విషయంలో ఇప్పట్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఆలోవు దేశీయంగా ఇతర రాష్ట్రాలకు రొయ్యల ఎగుమతులు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దీనిని ఆలంబనగా చేసుకుని రొయ్యల కొనుగోలు సంస్థలు సిండికేట్ గా ఏర్పడి రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. వీటి కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితులు నెలకొనడంతో కొనుగోలు సంస్థలపై ప్రభుత్వ పర్యవేక్షణ కొనసాగుతుంది. సంస్థలు సిండికేట్ గా ఏర్పడి ధర తగ్గిస్తున్నాయని ఫిర్యాలు అందితే వాటిపై చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ ప్రకటన జారీ చేసింది. అదే విధంగా రెవిన్యూ అధికారులు పరిశీలన చేయాలని ఆదేశించింది.

## డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని డిస్కంలకు టారిఫ్ సబ్సిడీ నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూడు ప్రాంతాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.4,470 కోట్లు విడుదల చేసింది. వినియోగదారులకు బదలాయిస్తున్న టారిఫ్ సబ్సిడీ భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఏడాది తొలి త్రైమాసికానికి నిధుల విడుదలకు పాలనా అనుమతి లభించింది. ప్రజలపై టారిఫ్ ల భారం పడకుండా సబ్సిడీ మొత్తం బదలాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిస్కం ఖాతాల్లో మొత్తం జమ చేయాలని పవర్ కోఆర్డినేషన్ కమిటీని ఆదేశించింది.

## ఉదయం 6 గంటలకే కమిషనర్లు పర్యటన చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో శనివారం మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు. డ్రైయిన్లు పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## వనజీవి రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాము



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రధాన ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య గారు కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని,. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోందన్నారు.. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుందన్నారు.. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఫెయిలైన విద్యార్థుల కోసం సప్లిమెంటరీ పరీక్షలను బోర్డు నిర్వహించనుంది. . ఈ పరీక్షల షెడ్యూల్ వివరాలు ఇవి. మే 12 నుంచి పరీక్షలుమే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది.

## విజ్ఞాన్ ప్రవేశ పరీక్ష వీశాట్ ఫలితాలు విడుదల




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గరలోని దేశ్‌ముఖి సమీపంలోని విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మాడీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్2025 ఫేజ్1 (విజ్ఞాన్ స్కోలాస్టిక్ యాప్టిట్యూడ్ టెస్ట్)కు ఈ ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూని వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా వీశాట్ 2025 ఫేజ్1 ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ వీశాట్2025 ఫేజ్1 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారానే నిర్వహించామన్నారు. ఏపీ, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు వీశాట్‌కు హాజరైనట్లు చెప్పారు. 85 శాతానికిపైగా విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం, పరిశోధనల్లో సత్తా చాటుతుం డటంలాంటి అరుదైన విజయాంశాల వల్లనే విద్యార్థులు, తల్లిదండ్రులకు తమ యూనివ ర్సిటీపై ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశా రు. వీశాట్2025 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడి యట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుం టామని పేర్కొన్నారు. వీశాట్‌లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్‌షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్‌షిప్, 201 నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్‌షిప్‌ను నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. గుంటూరు, హైదరాబాద్ క్యాంపస్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసమై ఏప్రిల్ 16 నుంచి 20 వరకు మొదటి కౌన్సిలిగ్ నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఇంటర్‌లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామని తెలియజేసారు. జేఈఈ మెయిన్స్‌లో 95కి పైగా పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 75% స్కాలర్‌షిప్, 89 నుంచి 94.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్‌షిప్, 80 నుంచి 88.9% పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్‌షిప్, 70 నుంచి 79.9 పర్సంటైల్ సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్‌షిప్ అందజేస్తామన్నారు. ఈ నెల 16 నుంచి 20వ తారీఖు వరకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లలో బీటెక్, బీఫార్మసీ, ఫార్మాడీ బీఎస్సీ అగ్రికల్చర్ సైన్స్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేసారు. వీశాట్ ఫేజ్2 ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి 30వ తారీఖు వరకు నిర్వహించనున్నామని వెల్లడించారు.



## అసత్య ప్రచారాన్ని ఆపు : మంత్రి రామనారాయణ రెడ్డి

తిరుపతి తిరుమల గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయంటూ వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. భూమన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తిరుపతిలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు గోవును తల్లిగా భావిస్తారని ఆనం తెలిపారు. తల్లిలాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారని చెప్పారు. గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని, 230 మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను కూడా భూతద్దంలో చూపిస్తున్నారని మండిపడ్డారు. అమ్మ అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు జగన్ అని అన్నారు. హిందూ ధర్మాన్ని మీ కుటుంబంలో మీరు పాటిస్తున్నారా? అని ప్రశ్నించారు.

ఆ వార్తలలో నిజం లేదు టిటిడి ఛైర్మన్ ..టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో ఆవులు పెద్ద సంఖ్యలో మృాఎతి చెందాయంటూ భూమన చెబుతున్న దాంట్లో నిజం లేదని టిటిడి ఛైర్మ న్ బి ఆర్ నాయుడు స్పష్టం చేశారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు, కల్పిత ఆరోపణలు చేయడం అత్యంత విషాదకరం అని పేర్కొన్నారు. టీటీడీ ట్రస్ట్ ఎంతో అంకితభావంతో పుణ్య కార్యక్రమాలు చేపడుతుంటే, కంటగింపుతో ఈ తరహా చర్యలకు దిగడం బాధాకరమని బీఆర్ నాయుడు తెలిపారు. గోమాతకు హిందూ ధర్మంలో ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదని, వేద కాలం నుంచే గోమాతను దేవతలతో సమానంగా పూజిస్తూ వస్తున్నామని వివరించారు.ఒక్క గోవు చనిపోయినా దానిని మృాఎతిని సాధారణ ఘటనగా భావించలేమని కానీ అనారోగ్యాలు, వృాఎద్ధాప్యం, ప్రమాదాల వంటి కారణాలతో గోవుల మృాఎతి చెందితే వాటిని రాజకీయంగా అబద్ధపు ప్రచారానికి వాడుకోవడం అత్యంత అధర్మం అని విమర్శించారు. ఇతర ప్రాంతాల్లో చనిపోయిన గోవుల ఫోటోలను టీటీడీ గోశాలకు చెందినవిగా చిత్రీకరించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 27న బీసీల ధర్మ యుద్ధభేరి

● బీసీలను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ● బిసిలతో పాటు కాంగ్రెస్ పార్టీకి
● రాహుల్ గాంధీలకు వెన్ను పోటు పొడుస్తున్నడు ● మే 27న ధర్నాచౌక్‌లో బీసీల ధర్మ యుద్ధభేరి
● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్.. లేదంటే దిగిపో ● రాజ్యాంగ సవరణ ,9వ షెడ్యూల్ పేరుతో బీసీలను వంచించే కుట్ర ● బీసీ బిల్లుల పేరుతో బీసీ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.. ● కాంగ్రెస్ ప్రభుత్వ ప్రలోభాలకు లొంగిపోతే బీసీ సమాజానికి తీవ్ర నష్టం ● బీసీ జన సభ అధ్యక్షుడు రాజారాం యాదవ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శనివారం ఉదయం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాలతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. కామరెడ్డి డెకరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన లెక్క సర్వే ఆధారంగా స్థానిక సంస్థలు- విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని.. లేదంటే దిగిపోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రెండు జీవోలు తెచ్చి రిజర్వేషన్లు అమలు చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. కేవలం బీసీలను మోసం చేసేందుకే రేవంత్ రెడ్డ కుట్రపూరితంగా కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టి డ్రామాలు ఆడుతున్నారు ఆరోపించారు. కొందరు బీసీ ఉద్యోగులు, ప్రొఫెసర్లు, సంఘాల నాయకులను అడ్డం పెట్టుకొని బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకల ధోరణిని బిసి సమాజం అర్థం చేసుకోవాలని రాజారామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బీసీలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని గ్రామ గ్రామాన ఎండకడతామని ఆయన హెచ్చరించారు. పార్టీలు సంఘాలకు అతీతంగా జెండాలు, అజెండాలను పక్కనపెట్టి మే 27న ధర్నా చౌక్ ఇందిరాపార్క్ దగ్గర హైదరాబాదులో జరగనున్న బీసీల ధర్మ యుద్ధభేరిని విజయవంతం చేయాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలంటే గ్రామస్థాయి నుంచి పెద్ద ఎత్తున ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పొలిటికల్ జస్టిస్ ఫ్రం చైర్మన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని బీసీ సమాజానికి చెప్పి చైతన్య పరచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీ బిల్లులను గవర్నర్కు పంపకుండా రాష్ట్రపతికి పంపడం వెనుక కాంగ్రెస్ పార్టీ కుట్ర దాగి ఉందని నారగోని ఆరోపించారు. మే 27న జరగనున్న బీసీల ధర్మ యుద్ధభేరిని విజయవంతం చేయాలని బీసీ సంఘాలు కుల సంఘాలకు వి జి ఆర్ నారగోని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరి సత్యనారాయణ, బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, బిసి ఫ్రంట్ ప్రెసిడెంట్ సాలూరి రామ కృాఎష్ణ, బీసీ అడ్వకేట్ జేఏసీ లోడంగి గోవర్ధన్ యాదవ్, బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకుడు మేకల కృాఎష్ణ, బీసీ డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్ నేత, బీసీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు పాలూరి రామకృాఎష్ణ, బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు వాసుకే యాదవ్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జల్ల నరేందర్ నేత, బీసీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కె సాయన్న సాయన్న ముదిరాజ్, బీసీ జనసభ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్, రంగారెడ్డి జిల్లా బీసీ జనసభ నాయకులు శ్రీరాములు యాదవ్, శ్రీశైలం యాదవ్, బీసీ మహిళా నాయకురాలు లక్ష్మి వివిధ విసి కుల సంఘాల నాయకులు హాజరయ్యారు.




## మహానాడు నిర్వహణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

● విభేధాలు మరిచి సమన్వయంతో వ్యవహరించాలి
● ప్రతి నియోజకవర్గంలో ఒక వర్గమే ఉండాలి రెండోది ఉండకూడదు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కడపలో మహానాడు నిర్వహణకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు తెలిపారు. పార్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ...మహానాడు కార్యక్రమానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఇప్పటి వరకు అన్ని ప్రాంతాల్లో ప్రణాళిక బద్దంగా నిర్వహించామని చెప్పారు. అయితే ఇక్కడి నాయకులు ముఖ్యంగా పులివెందుల నేతల మధ్య సమన్వయం లేదని ఆయన మండిపడ్డారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి సవిత ఆధ్వర్యంలో నేతల కుమ్ములాటలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇంచార్జిలదే పూర్తి బాధ్యత అని, తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక వర్గమే ఉండాలి.. రెండవ వర్గానికి తావులేదన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకుని నేతలు వ్యవహరించాలన్నారు.

## బిజెపి చలో బస్తి కార్యక్రమం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, లో జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మోమిన్ షబానా ఆధ్వర్యంలో బస్తీ చలో కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చెట్లు నాటడం జరిగింది. అనంతరం హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుని, వారి సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృాఎష్టికి తీసుకువెళ్తానని, తెలియజేయడం జరిగింది తర్వాత మహిళా కార్మికులకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి హాస్పటల్ లోని, సమస్యలు తెలుసుకుని ఆసుపత్రి అభివృాఎద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది. హాస్పిటల్లో ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలో లోపం లేకుండా చూడాలని ఈ సందర్భంగా హాస్పటల్ సిబ్బందికి సూచించడం జరిగింది.



## కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు

# జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు

● సాక్షిలో తప్పుడు రాతలు రాయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నాడు ● హరినాథ్ రెడ్డి కోసం టీటీడీ ప్రతిష్టను దిగజార్చేందుకు కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నాడు ● వంద గోవులు మరణించాయంటూ అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు
● అన్యమతం అనుసరిస్తూ.. నాస్తికుడినని చెప్పుకునే కరుణాకర్ రెడ్డి టీటీడీపై చేయని కుట్ర లేదు : మంత్రి కొల్లు రవీంద్ర

కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు జగన్ రెడ్డి ఆయన అనుచరులు కుట్రలు చేస్తున్నారని.. గత ఐదేళ్ల పాలనలో టీటీడీ ప్రతిష్టను పూర్తిగా దిగజార్చి నేడు సస్పెండ్ అయిన అధికారి కోసం గోశాలలో ఆవులు మృాఎతి చెందాయంటూ కొత్త నాటకానికి తెరలేపి కరుణాకర్ రెడ్డి అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటని ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..నాస్తికుడినని చెప్పిన కరుణాకర్ రెడ్డి నేడు అవాస్తవమైన మాటలను మాట్లాడుతున్నాడంటే ఆయన ఉద్దేశం ఏంటో ప్రజలు గమనించాలి. లక్షలాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కరుణాకర్ రెడ్డి అబద్దాలు మాట్లాడటం సిగ్గుచేటు. గతంలో ఈ కరుణాకర్ రెడ్డి వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని మాట్లాడిన దుష్ట వ్యక్తి. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలు చూపించి 100 ఆవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. 250 మందికిపైగా గోశాలను పర్యవేక్షిస్తూ... జియో ట్యాగింగ్ లో గోవులను సంరక్షిస్తుంటే.. జీయోట్యాగింగ్ జరగడంలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వం కంటే మెరుగైన సదుపాయాలతో ప్రతిరోజు బ్లీచింగ్ చల్లడంతోపాటు గోవులను శుభ్రమైన వాతావరణంలో ఉంచుతున్నారు.

ఇటువంటి అబద్దాలు ప్రచారం చేస్తున్న కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా పనిచేసినప్పుడు ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, డాలర్ల మాయం చేయడం వాస్తవం కాదా? తిరుమల ఖజానాను దారిమళ్లించి ఖజానాను కొల్లగొట్టింది వాస్తవం కాదా? కోవిడ్ సమయంలో స్వామి వారి లడ్డూ ప్రసాదాలను దారి మళ్లించింది వాస్తవం కాదా? కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహంను క్రైస్తవ పద్దతుల్లో చేసింది వాస్తవం కాదా? ఇలాంటి కరుణాకర్ రెడ్డి తిరుమల దేవస్థానం గురించి.. హిందూ మత ఆచారాల గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంది.తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి తెరలేపి.. తిరుమల బస్ టికెట్లపై అన్యమత ప్రచారం ముద్రించి ప్రచారం చేయించింది మీరు కాదా? ఏడుకొండలు అవసరంలేదని.. ఐదు కొండలు చాలని తిరుమల ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్ర చేసింది మీరు కాదా? మొన్న జరిగిన తొక్కిసలాటలో గోశాల అధికారి హరినాథ్ రెడ్డిని సస్పెండ్ చేస్తే.. అతనికోసం మీరు ఈ తప్పుడు ప్రచారాలు చేయడం నిజం కాదా? జగన్ రెడ్డి పాలనలో తిరుమల ప్రతిష్టను పూర్తిగా దిగజార్చడం వాస్తవం కాదా?

పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడు ఇంట్లో ఉందని నాడు అవాస్తవం ప్రచారం చేయడం వాస్తవం కాదా..? పోర్టులో అనధికార తవ్వకాలు జరిపి ఆ నిధులు చంద్రబాబుగారు తీసుకెళ్లారని తప్పుడు ప్రచారాలు చేయడం వాస్తవం కాదా?. మళ్లీ మీవాళ్లే అక్కడేం లేదు.. అవేం జరగలేదని చెప్పింది వాస్తవం కాదా? తిరుమల ప్రతిష్టకోసం పాటుబడిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనే. నాడు తారకరామారావు గారు మొట్టమొదటి సారి అన్నదాన ట్రస్ట్ ను ప్రారంభించారు. అక్కడ ఏవైనా అభివృాఎద్ధి కార్యక్రమాలు జరిగాయంటే ఆనాడు ఎన్టీఆర్ కృాఎషి వలనే. గత ఐదేళ్లు హిందుత్వపై దాడి జరిగితే జగన్ రెడ్డి ఏనాడు నోరుమెదపలేదు. అంతర్వేధి రథం తగలబెట్టినా పట్టించుకోలేదు. రామతీర్థంలో రాములవారి విగ్రహం తలను దుండగలు తీసేస్తే పట్టించుకోలేదు. విజయవాడ అమ్మవారి గుడిలో వెండి సింహాలు దొంగిలిస్తే చర్యలు తీసుకోలేదు. నేడు తప్పుడు ప్రచారాలతో కులాలు, ప్రాంతాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారు. గత ఐదేళ్ల పాలనలో నెయ్యి కల్తీకి పాల్పడి టీటీడీ ప్రసాదాన్ని కల్తీ చేశారు.. ప్రసాద పవిత్రతను దెబ్బతీశారు. ఇవాళ అవి అన్నీ సక్రమంగా జరుగుతుంటే ఓర్వలేకపోతున్నారు.

భక్తులకు సక్రమంగా సౌకర్యాలు కల్పిస్తూ.. భక్తులు ఆనందంగా ఉండేలా చూస్తుంటే.. వైసీపీ మూకలు టీటీడీని అల్లరి చేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఓ పాస్టర్ యాక్సిడెంట్ లో చనిపోతే ... మత విద్వేశాలను రెచ్చగొట్టి ఓ మతానికి అంటగట్టాలని చూశారు. దాంతో రాజకీయ లబ్ధి పొందాలని పన్నాగం పన్నారు. దీనిపై పాస్టర్ కుటుంబ సభ్యులే బయటకు వచ్చి పోలీసుల, ప్రభుత్వంపై నమ్మకం ఉందని చెబితే సైలెంట్ అయ్యారు. రాష్ట్రంలో ముస్లింలను రెచ్చగొట్టాలని చూశారు... పార్లమెంట్ లో అనుకూల ఓటింగ్ వేసి బయటకు వచ్చి తప్పు డు ప్రచారం చేస్తారు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని జన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు.

కుటుంబ తగాదాలతో వ్యక్తి చనిపోతే అక్కడికి వెళ్లి జగన్ రెడ్డి రాజకీయం చేయాలని చూశాడు.. వైసీపీ మాజీ మంత్రి గుంటూరుకు ఆవైవు ఉన్నవారి తలల తీస్తామంటూ మాట్లాడుతున్నాడు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా నిలబెట్టడానికి ప్రయత్నిస్తుంటే.. వైసీపీ నేతలు దుష్ప్రచారాలతో రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఈ అసత్య ప్రచారాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఈ రకంగా కులాల మధ్య, ప్రాంతాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే వైసీపీ పన్నాగాలను ప్రజలు పసిగట్టాలి. సాక్షి, సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తూ.. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ రెడ్డి ఆయన సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో () ఫిర్యాదు చేస్తాం.

## వనజీవి రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృాఎషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృాఎక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య గారు పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య గారు, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. రామయ్య గారు స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృాఎషి చేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము. వనజీవి రామయ్య గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండు నాలుకల ధోరణి తెలుగుదేశం పార్టీ రక్తంలోనే లేదని, టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి, నేటి దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం స్పష్టమైన విధానాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.వక్ఫ్ సవరణ చట్టం ఆమోదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతోనే బిల్లు ను కేంద్ర ప్రభుత్వం జేపిసి కి పంపడం జరిగిందని, టిడిపి సూచించిన సవరణలలో నాలుగింటిని ఆమోదించడం, ముస్లిం మైనార్టీల పక్షాన టిడిపి స్పష్టమైన పోరాట నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రెండు నాలుకల ధోరణితో వక్ఫ్ బిల్లుకు లోక్ సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసిపి, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఫరూక్ ఎద్దేవా చేశారు.వక్ఫ్ బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాలు, రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలో ఇస్తున్న అత్యంత ప్రాధాన్యత, దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పష్టమైన విధానాలను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విశదీకరించారు. అంశాల వారీగా పలు ప్రశ్నలకు స్పష్టత తో కూడిన సమాధానాలను మంత్రి వెల్లడిస్తూ, టిడిపి పై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.అంశాల వారిగా మంత్రి ఫరూక్ సమాధానాలు 1.ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కూడా కొన్ని అభ్యంతరాలు లేవదీసిందంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి ?మంత్రి జవాబు : ఈ సవరణలలో కొన్ని అవసరమైనవి ఉన్నాయి కొన్ని అనవసరమైనవి, కొన్ని మార్చ వలసినవి ఉన్నాయి. అందువల్లనే మా తెలుగుదేశం పార్టీ కొన్ని అభ్యంతరాలను లేవదీసి, వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లును జేపీసి కి రెఫర్ చేయవలసిందిగా కోరింది. మా పార్టీ కోరిక మేరకు బిల్లును జేపీసి కి రెఫర్ చేయడం జరిగింది. లేకపోతే ఆనాడే అన్ని సవరణలతో బిల్లు చట్టం అయిపోయి ఉండేది.2.జేపిసి ముందు మీ అభిప్రాయాలు వ్యక్తం చేశారా? మంత్రి జవాబు : ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయవాదులు, ఇస్లామిక్ స్కాలర్లు, మేధావులు తో కూడిన బృాఎందాన్ని హైదరాబాదులో జరిగిన జేపీసి సమావేశానికి మా ప్రభుత్వం పంపడం జరిగింది. మా బృాఎందం వారి వాదనలను ధీటుగా జేపీసి కి విన్నవించడం జరిగింది.3. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారితో మరియు వివిధ జమాత్ ల పెద్దల తో కూడా ఈ సవరణలపై మీ ప్రభుత్వం చర్చించినట్లుగా తెలిసింది. ఇది వాస్తవమేనా ?

మంత్రి జవాబు : అవును వాస్తవమే.

ఆల్ ఇండియా పర్సనల్ లో బోర్డు వారు వివిధ జమాత్ ల పెద్దలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి వక్ఫ్ బిల్లు పై వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరగా నేను ముఖ్యమంత్రి ని వారి విజ్ఞప్తి గురించి తెలపగా వెంటనే అంగీకరించి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను చంద్రబాబు తెలుసుకోవడం కూడా జరిగింది.4.జేపీసి వారు మీ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాలలో కొన్నింటికి అంగీకరించి సవరణలను సవరించినట్లుగా తెలిసింది. వాటిని వివరిస్తారా ? మంత్రి జవాబు : కూటమి ప్రభుత్వం తరపున సవరణలు సూచించాము. సవరణలకు ఆమోదం పడింది. వక్ఫ్ బై యూజర్ అనే ప్రొవిజన్ ను, వెనుకటి కాలానికి కూడా వర్తించే విధంగా () పూర్తిగా తొలగించాలని సిఫారసు చేసింది. అక్కడున్న ప్రజల మతపరమైన అవసరాలు తీర్చడం కోసం పాలకులు ఇవన్నీ ఏర్పాటు చేసేవారు లేక ఏర్పాటుకు వీలు కల్పించేవారు. ఇప్పుడు కూడా (ప్రభుత్వాలు ఈ పనులు చేస్తున్నాయి). ఈ విధంగా వినియోగంలో ఉన్న వాటికి వక్ఫ్ బై యూజర్ అనే ప్రావిజన్ ను తొలగించినట్లయితే విపరీతమైన సమస్యలు, వ్యతిరేకతలు, నష్టం వాటిల్లుతుంది.

## తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర

ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసిపి కుట్ర, అందులో భాగంగానే వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలపై నిరాదార ఆరోపణలు చేస్తున్నారు. టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు అర్థరహితం, నిరాధారం. ఎక్కడో వేరే ప్రాంతంలో చనిపోయిన గోవుల ఫోటో చూపించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకి తప్పుడు ప్రచారం చేయడం కొత్త కాదు, గతంలో పింక్ డైమండ్ పై తప్పుడు ప్రచారం చేశారు, అధికారంలో ఉన్న గత ఐదేళ్లు ఏం తేల్చలేకపోయారు. తాను నాస్తికుడినని చెప్పుకున్న భూమన కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహం క్రిస్టియన్ పద్ధతిలో జరిపించారు. ఇక ఆయనకు వెంకటేశ్వరస్వామి మీద ఏమి విశ్వాసం ఉన్నట్టు? వెంకటేశ్వర స్వామి నల్లరాయి పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడలేదా? ఆయన ఇవాళ టీటీడీ గోశాలపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఆవులకు జియో టాకింగ్ చేయలేదనేది పచ్చి అబద్ధం. గోశాలలో 2,668 ఆవులకు జియో టాకింగ్ చేసి బర్త్ అండ్ డెత్ రిజిస్టర్ పగడ్బందీగా నిర్వహిస్తున్నాం. పాత గణంకాల ప్రకారం వృాఎద్ధాప్యం, పలు అనారోగ్య సమస్యల వల్ల నెలకు 10 ఆవులు చనిపోతున్నాయి. సహజంగా మరణించిన మనుషులకే పోస్టుమార్టం చేయరు, ఇక సహజంగా మరణించిన ఆవులకు పోస్టుమార్టం ఎందుకు చేస్తారు? తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పి వైసిపి మారలేదు. టీటీడీ పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృాఎషి చేస్తోంది. వైసీపీ నేతలు ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలి.

# పాస్టర్ ప్రవీణ్ రోడ్డ్ ప్రమాదం వల్లనే చనిపోయారు

● అన్ని రకాలుగా పరిశోధన చేశాం ● అనేక మందిని విచారించాం
● ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విచారణపై ఎటువంటి సందేహం లేదు : ఏలూరు రేంజి ఐజీ అశోక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృాఎతిపై మిస్టరీ వీడిపోయింది. తెలంగాణలోని హైదరాబాద్ నుంచి బయలుదేరి ఏపీకి వస్తూ రాజమండ్రి సమీపంలో రోడ్డు పక్కన విగతజీవిగా తేలిన పాస్టర్ ప్రవీణ్ మృాఎతిని తొలుత రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. అయితే కుటుంబ సభ్యుల అనుమానాలతో ఆ తర్వాత దీన్ని అనుమానాస్పద మృాఎతిగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి వివరాలు ప్రకటించారు.

పాస్టర్ ప్రవీణ్ మృాఎతిపై రాజమండ్రలో ఇవాళ ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ మృాఎతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టామని, ఆయన దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారని గుర్తించినట్లు తెలిపారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టామన్నారు. ప్రవీణ్ కు సంబంధించి పలుచోట్ల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ మృాఎతిపై ఆయన కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదని ఐజీ అశోక్ తెలిపారు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడినవారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే అని తేల్చేశారు.

దారిలో హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం షాపులకు వెళ్లారన్నారు. దారిలో ప్రవీణ్ కు మూడుసార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పిందన్నారు. కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయారన్నారు. కీసర వద్ద ప్రవీణ్ కు సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. గుంటుపల్లి దగ్గర పాస్టర్ ప్రవీణ్ కాసేపు ఆగారని, బంకులోకి వచ్చేటప్పటికే బండిపై నుంచి లగేజ్ పక్కకు ఒరిగిపోయిందన్నారు. విజయవాడ రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ కండిషన్ ను ఆటోడ్రైవర్ చూశారని, ట్రాఫిక్ ఎస్ఐ సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారని తెలిపారు. కండిషన్ బాగాలేదు, వెళ్లవద్దని చెప్పినా ప్రవీణ్ ముందుకెళ్లారన్నారు. హెడ్ లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారన్నారు. ఏలూరులో మూడోసారి పాస్టర్ ప్రవీణ్ మద్యం కొనుగోలు చేశారన్నారు. మద్యం షాపునకు వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయిందన్నారు.

కొంతమూరు పైవంతెనపై కూడా పాస్టర్ ప్రవీణ్ వేగంగా వెళ్లారని, ప్రమాదస్థలంలో ప్రవీణ్ బుల్లెట్ రోడ్డు పక్కకు దూసుకుపోయిందని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ ను ఏ వాహనం కూడా ఢీకొనలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ కు, పక్కన వెళ్తున్న కారుకు గ్యాప్ చాలా ఉందన్నారు. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి.. కంకర రాళ్లు ఉన్నాయన్నారు.బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్ పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పిందన్నారు. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్ గేర్ లో ఉందని చెప్పారని, ఇతర వాహనాలు ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని పోలీసులు వెల్లడించారు. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారని, ప్రవీణ్ శరీరంలో మద్యం ఉందని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.



సూర్య
విజయవాడ
ఆదివారం
13 ఏప్రియల్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# ప్రపంచానికి శాంతి లేదా ?

ప్రపంచంలో జరిగే అనేక సంఘటనలు, రాజకీయ మార్పులు, మరియు ఆర్థిక సంక్షోభాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. మొదట కోవిడ్ మహమ్మారి,తర్వాత వరుసగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ -పాలస్తీన్ యుద్ధాలబీ బైడెన్ అసమర్థ పాలన,ఇప్పుడు ట్రంప్ పిచ్చి చేష్టలు అన్నీ కూడా ప్రపంచాన్ని అశాంతి మాయం చేస్తూనే ఉన్నాయి. 2020లో ప్రారంభమైన కోవిడ్ -19 మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య, ఆర్థిక, సామాజిక మరియు మానసిక సంక్షోభాలకు దారితీసింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు, అనేక దేశాలు లాక్డౌన్లు, ప్రయాణ పరిమితులు, మరియు వ్యాక్సినేషన్ కార్యక్రమాలను అమలు చేశాయి. ఈ పరిస్థితులు ఆర్థిక వ్యవస్థలను మందగించాయి, ఉపాధి అవకాశాలను తగ్గించాయి, మరియు సామాజిక సంబంధాలను దూరం చేశాయి.సామాజిక దూరం, లాక్డౌన్లు ప్రజల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపాయి. ఒంటరితనం, ఆందోళన వంటి సమస్యలు పెరిగాయి.ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగింది, వాణిజ్య పరమైన కార్యకలాపాలు తగ్గాయి. ప్రభుత్వాలు ఆర్థిక ప్రోత్సాహక ప్యాకేజీలు ప్రకటించాయి, కానీ ఆర్థిక స్థితి సవాళ్లను ఎదుర్కొంది.

2022 ఫిబ్రవరిలో రష్యా ఉక్రెయిన్పై దాడి చేసింది, ఇది యూరప్లో అతిపెద్ద యుద్ధంగా మారింది. ఈ యుద్ధం లక్షలాది మంది ప్రాణాలను బలితీసుకుంది, అనేక నగరాలు ధ్వంసం అయ్యాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా శరణార్థుల సంఖ్య పెరిగింది.ఇంధన ధరలు పెరిగాయి, ఆహార సరఫరా సమస్యలు వచ్చాయి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించింది.రష్యాపై విధించిన ఆర్థిక సాంక్షన్స్ యూరోపియన్ యూనియన్ మరియు నాటో దేశాల మధ్య సమన్వయం, మరియు రష్యా-చైనా మధ్య సంబంధాలు మారాయి. ఈ యుద్ధం ప్రపంచ రాజకీయాలనే మార్చివేసింది. .అంతర్జాతీయ సమాజం రష్యాపై ఆర్థిక మరియు రాజకీయ చర్యలు తీసుకుంది, కానీ యుద్ధం ఇంకా కొనసాగుతోంది. ఇంకా ఈ యుద్ధం ముగింపుకు అయితే రాలేదు.

ఇజ్రాయిల్ మరియు పాలస్తీన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఘర్షణలు 2023లో మరింత తీవ్రతరమయ్యాయి. హమాస్ సంస్థ ఇజ్రాయిల్పై దాడులు చేసింది, దీని ఫలితంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనలు మధ్యప్రాచ్య ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతలను పెంచాయి, మరియు అంతర్జాతీయ సమాజం శాంతి చర్చలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోంది.గాజా పట్టణంలో నిరంతర బాంబు దాడులు, నివాస ప్రాంతాల ధ్వంసం, శరణార్థుల సంఖ్య పెరుగుదల వంటి అంశాలు మానవీయ సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి.సంయుక్త రాష్ట్రాలు, యునైటెడ్ నేషన్స్, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు శాంతి చర్చలు నిర్వహిస్తున్నాయి, కానీ దీర్ఘకాలిక పరిష్కారం ఇంకా దూరంగా ఉంది.బైడెన్ పరిపాలన ప్రారంభంలో, వలస విధానాలలో మార్పులు తీసుకువచ్చాయి, కానీ దీని ఫలితంగా దక్షిణ సరిహద్దులో అక్రమ వలస దారుల సంఖ్య పెరిగింది. 2021 ఆర్థిక సంవత్సరంలో, సరిహద్దు వద్ద 1.7 మిలియన్ అరెస్టులు జరిగాయి, ఇది ఇప్పటివరకు నమోదు చేయబడిన అత్యధిక సంఖ్య. 2024 సెప్టెంబరులో, బైడెన్ అధ్యక్షత ప్రారంభం నుండి 8 మిలియన్ల "ఎంకౌంటర్లు" జరిగాయని నివేదికలు వచ్చాయి. బైడెన్ పరిపాలనలో ఆఫ్ఘనిస్థాన్ నుండి అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకోవడం ఒక కీలక నిర్ణయం. 2021లో జరిగిన ఈ ఉపసంహరణం గందరగోళంగా జరిగి, అనేక విమర్శలను ఎదుర్కొంది. ఇదే సమయంలో, ఉక్రెయిన్లో రష్యా దాడికి బైడెన్ పరిపాలన తీవ్ర ప్రతిస్పందనను ప్రదర్శించింది, ఉక్రెయిన్కు సైనిక మరియు ఆర్థిక సహాయం అందించింది. ఈ చర్యలు ప్రపంచవ్యాప్తంగా భద్రతా పరిస్థితులను ప్రభావితం చేశాయి.బైడెన్ పరిపాలన చైనా మరియు రష్యాతో సంబంధాలలో కఠినమైన విధానాలను అనుసరించింది. చైనాపై వాణిజ్య మరియు సాంకేతిక పరమైన పరిమితులు విధించడం, రష్యాపై ఆర్థిక సాంక్షన్లు విధించడం వంటి చర్యలు తీసుకోబడ్డాయి. ఈ విధానాలు చైనాతో మరియు రష్యాతో సంబంధాలను ఉద్రిక్తం చేశాయి, ప్రపంచవ్యాప్తంగా రాజకీయ మరియు ఆర్థిక పరిణామాలను కలిగించాయి.బైడెన్ పరిపాలనలో, ఇజ్రాయిల్-పాలస్తీన్ ఘర్షణ సమయంలో అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడం కూడా జరిగింది.బైడెన్ పరిపాలనలో, కొన్ని సందర్భాలలో మానవ హక్కులు మరియు ప్రజాస్వామ్య విలువలు పట్ల ఉదాసీనత కూడా ఉంది. ఉదాహరణకు, గాజా పట్టణంలో ఇజ్రాయిల్ చర్యలపై నిశ్చలంగా ఉండడం, హాంకాంగ్లో ప్రజాస్వామ్య కార్యకర్తలపై చర్యలు తీసుకోవడంపై తక్కువ స్పందన చూపడం వంటి అంశాలు విమర్శించబడ్డాయి. ఈ అసమర్థతలు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల మరియు ప్రజాస్వామ్య విలువలపై ప్రభావాన్ని చూపాయి.డొనాల్డ్ ట్రంప్ 2025లో రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, ఆయన తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా వివాదాస్పదంగా మారాయి.ట్రంప్, తన రెండో పదవిలో, చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీ టారిఫ్లు విధించారు. ఈ చర్యలు గ్లోబల్ ట్రేడ్ వార్ను ప్రారంభించాయి, తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొంది. ఈ విధానాలు అమెరికా డాలర్పై నమ్మకాన్ని తగ్గించి, బాండ్స్ విక్రయాలను ప్రభావితం చేశాయి.ట్రంప్, ప్యారిస్ వాతావరణ ఒప్పందం మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి అమెరికాను ఉపసంహరించుకున్నారు. ఈ చర్యలు అంతర్జాతీయ సహకారాన్ని తగ్గించి, అమెరికా ఒంటరిగా మారడానికి దారితీసాయి. అలాగే, ఆయన గాజా పట్టణం విషయంలో ప్యాలస్తీనియన్లను ఇతర అరబ్ దేశాలకు బదిలీ చేయాలని ప్రతిపాదించారు, ఇది మానవ హక్కుల ఉల్లంఘనగా భావించబడింది.ఇవి పక్కన పెడితే ట్రంప్ ఆక్రమణ ధోరణి, పనామా ,గ్రీన్ ల్యాండ్ ,కెనడా వంటి దేశాలపై దురాక్రమణ చేయాలనుకోవడంబీ చైనా పైన ప్రత్యక్షంగానే కయ్యానికి కాలు దువ్వడం, ఇరాన్ పట్ల ద్వంద్వ ధోరణిబీ సుంకాల విషయంలో ,వలసదారుల విషయంలో కఠినంగా ఉండటం వంటివన్నీ కూడా ప్రపంచంలో అభద్రతా భావాన్ని కలిగిస్తూ ఉన్నాయి. ఇప్పుడు ప్రపంచ మార్కెట్ కుదేలైపోతూ ఉండటం కూడా భయంకరమైన పరిణామమే. ఇన్ని అభద్రతలు,భయాల మధ్య ఎప్పుడూ ఏ వైరస్ ప్రబలుతుందో , ఏ ప్రకృతి వైపరీత్యం సంభ విస్తుం దో కూడా తెలియని పరిస్థితి. లేక యుద్ధంగా ఈ వైరస్ అయినా ప్రయోగించబడిన ఎదుర్కోవడానికి ప్రపంచం ఇప్పుడు సిద్ధంగా కూడా లేదు. ఇక ప్రపంచంలో శాంతి వాతావరణం ఏర్పడే సూచనలు కూడా కనిపించడం లేదు.

# ఒలంపిక్స్‌లో క్రికెట్!



■ 2028 లో లాస్ ఏంజిల్స్ లో జరగనున్నఒలింపిక్ గేమ్స్ ■ ఒలింపిక్స్లో క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం ఆరు జట్లు ■ ఆతిథ్య దేశంగా అమెరికా యునైటెడ్ స్టేట్స్ ■ భారతదేశం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా లకు చోటు? ■ ఇప్పటికే ఐపి ఎల్ తో దేశమంతా క్రికెట్ ఫీవర్

తేజస్వి
హైదరాబాద్

ఈ మార్చ్ నుండే ఐపి ఎల్ తో దేశమంతా క్రికెట్ ఫీవర్ మొదలైంది. ఈ క్రమంలో క్రికెట్ ప్రేమికులకు ఇంకో శుభవార్త. క్రికెట్, దాదాపు శతాబ్దం తర్వాత, 2028 లో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్లో తిరిగి ప్రవేశించబోతుంది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆనందంలో ముంచింది.క్రికెట్ గతంలో ఒలింపిక్స్లో ఒకసారి మాత్రమే, 1900 పారిస్ గేమ్స్లో, క్రీడగా ఉంది. ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు , 2028 లో లాస్ ఏంజిల్స్ గేమ్స్లో క్రికెట్ తిరిగి ప్రవేశించనుంది. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఈ నిర్ణయాన్ని ముంబైలో నిర్వహించిన సదస్సులో అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆనందంలో ముంచింది. 2028 ఒలింపిక్స్లో క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. అమెరికా యునైటెడ్ స్టేట్స్ ఆతిథ్య దేశంగా ఒక ఆటోమేటిక్ స్లాట్ పొందుతుంది. మిగతా ఐదు స్లాట్ల కోసం, ఐసీసీ టి20 ర్యాంకింగ్స్ లేదా టి20 వరల్డ్ కప్ ఫలితాలను ఆధారంగా చేసుకుని ఎంపికలు చేయబడతాయి.ప్రస్తుతం, భారతదేశం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా వంటి దేశాలు ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్లో ఉన్నత స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లు ఒలింపిక్స్లో పాల్గొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ప్రపంచంలో క్రికెట్ ఆడుతున్న దేశాలు అనేకం ఉన్నాయి. ఇవి ప్రధానంగా ఐసీసీ సభ్యదేశాలు, అసోసియేట్ సభ్యదేశాలు, మరియు ఇతర దేశాలు. భారతదేశం, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, వెస్టిండీస్, న్యూజిలాండ్ వంటి దేశాలు ప్రధాన క్రికెట్ ఆడుతున్న దేశాలుగా గుర్తించబడతాయి.

**క్రికెట్ చరిత్ర :** క్రికెట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ గల క్రీడల్లో ఒకటి. దీని చరిత్ర శతాబ్దాల పాటు విస్తరించి, అనేక మార్పులు, పరిణామాలకు సాక్షిగా నిలిచింది. క్రికెట్ యొక్క మూలాలు 16 వ శతాబ్దంలో ఇంగ్లాండ్లో కనిపిస్తాయి. ప్రారంభంలో, ఇది గ్రామీణ ప్రాం తాలలో పిల్లల మధ్య ఆడబడే సరదా ఆటగా ప్రారంభమైంది. 17వ శతాబ్దంలో, పెద్దవారు కూడా ఈ ఆటలో పాల్గొనడం ప్రారంభించారు, మరియు ఆట యొక్క నియమాలు మరియు విధానాలు అభివృద్ధి చెందాయి.

1744లో, క్రికెట్ యొక్క మొదటి అధికారిక నియమాలు రూపొందించబడ్డాయి. తరువాత, 1788లో, మేరీలిబోన్ క్రికెట్ క్లబ్ (ఎం సి సి ) స్థాపించబడింది, ఇది క్రికెట్ నియమాల రక్షణా వ్యవస్థగా నిలిచింది. 19వ శతాబ్దంలో, క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడింది, ముఖ్యంగా బ్రిటిష్ ద్వారానే అనుకోవచ్చు.క్రికెట్ యొక్క అంతర్జాతీయ ప్రయాణం 1844లో ప్రారంభమైంది, ఇంగ్లండ్ మరియు అమెరికా మధ్య జరిగిన మ్యాచ్తో. తరువాత, 1877లో, ఇంగ్లండ్ మరియు ఆస్ట్రేలియా మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ నిర్వహించబడింది, ఇది క్రికెట్ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. 1975లో, క్రికెట్ ప్రపంచ కప్ ప్రారంభమైంది, ఇది వన్డే క్రికెట్ యొక్క ప్రాధాన్యతను ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించింది. 1983లో, భారత్ ప్రపంచ కప్పు గెలుచుకుంది, ఇది భారత క్రికెట్ చరిత్రలో కీలకమైన ఘట్టం.2007లో, టి20 ఫార్మాట్ పరిచయం చేయబడింది, ఇది క్రికెట్ను వేగవంతం మరియు ఉత్సాహభరితంగా మార్చింది. తదుపరి, 2008లో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రారంభమైంది, ఇది వాణిజ్య మరియు వినోద రంగంలో క్రికెట్ను విస్తరించింది.

**భారత్ క్రికెట్ చరిత్ర :** భారత్లో, క్రికెట్ 18వ శతాబ్దంలో ప్రవేశించింది, ముఖ్యంగా పార్సీలు మరియు బ్రిటిష్ సైనికులు ద్వారా. 1848లో, పార్సీలు తమ స్వంత క్రికెట్ క్లబ్ను స్థాపించారు. 1932లో, భారత్ తన మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడింది, ఇంగ్లండ్తో. తరువాత, 1983లో, భారత్ ప్రపంచ కప్పు గెలుచుకుంది, ఇది దేశంలో క్రికెట్ అభ్యున్నతికి దోహదపడింది.టెలివిజన్ ప్రసారాలు, రేడార్ గన్లు, హాక్-ఐ వంటి సాంకేతికతలు క్రికెట్లో ప్రవేశపెట్టబడ్డాయి, ఇవి ఆటను మరింత ఆకర్షణీయంగా మరియు న్యాయమైనదిగా మార్చాయి.

**మహిళా క్రికెట్ :** మహిళల క్రికెట్ 19వ శతాబ్దంలో ప్రారంభమైంది, మరియు 1935లో, మహిళల క్రికెట్ అసోసియేషన్ స్థాపించబడింది. మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 1973లో ప్రారంభమైంది, ఇది మహిళల క్రికెట్ అభివృద్ధికి తోడ్పడింది.

**బీసీసీఐపై ప్రభావం:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బి సి సి ఐ ) ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డుగా ఉంది. ఐపీఎల్ వంటి వాణిజ్య కార్యక్రమాల ద్వారా బిసిసి ఐ భారీ ఆదాయాన్ని పొందుతుంది. క్రికెట్ ఒలింపిక్స్లో భాగస్వామ్యం బిసిసిఐ కి కొత్త అవకాశాలను తెస్తుంది. భారతదేశం ఒలింపిక్స్లో పాల్గొంటే, క్రికెట్కు మరింత ప్రాచుర్యం లభిస్తుంది, మరియు బిసిఐఐ కి తర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందే అవకాశం ఉంటుంది. క్రికెట్ ఒలింపిక్స్లో భాగస్వామ్యం భారత క్రికెట్ భవిష్యత్తుకు కీలకమైన మార్పులను తీసుకురావచ్చు. ఇది యువతలో క్రికెట్ పట్ల ఆసక్తిని పెంచుతుంది, మరియు క్రికెట్ను మరింత ప్రాచుర్యం పొందేందుకు దోహదపడుతుంది. భారత క్రికెట్ జట్టు ఒలింపిక్స్లో పాల్గొంటే, దేశవ్యాప్తంగా క్రికెట్కు మరింత ఆదరణ లభిస్తుంది.

2028లో క్రికెట్ ఒలింపిక్స్లో తిరిగి ప్రవేశించడం ఒక చరిత్రాత్మక ఘట్టం. ఇది క్రికెట్ను ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందేందుకు దోహదపడుతుంది. భారతదేశం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే, క్రికెట్ భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉం టుంది. ఒకప్పుడు క్రికెట్ ఆడటానికి వెళ్ళిన భారతీయులను బానిసలుగా చూసి,కనీసం కడుపు నిండా భోజనం ,వసతి కూడా ఇవ్వలేదు బ్రిటిష్. ఆ స్థాయి నుండి ప్రపంచ కప్ కొట్టి, తర్వాత క్రమక్రమంగా ఐపిఎల్ తో ప్రపంచ క్రికెట్ నే మలుపు తిప్పిన భారత్ క్రికెట్ ప్రస్తానం అసాధారణమైనది. ఈ ఒలంపిక్స్ లో భారత్ కనుక విజయ ఢంకా మోగిస్తే ఇక క్రికెట్ లో భారత్ కి తిరుగు లేదన్నది ఖాయం.

# జలియన్వాలా భాఘ్ మారణహెూమ బ్లాక్ డే



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

■ 13 ఏప్రిల్ "జలియన్వాలా భాఘ్ నరమేధ దుర్ఘటన దినం ■ 1,650 రౌండ్ల కాల్పులు లతో శవాలు దిబ్బలు, గాయపడిన వారి హాహాకారాలు ■ డైయ్యర్ రాక్షస దుశ్చర్యకు వందల ప్రాణాలు గాల్లో కలిసిన వైనం ■ కాంగ్రెస్ వివరాల ప్రకారం దాదాపు 1,000కి పైగా మరణించినట్లు అంచనా ■ భారతీయుల రక్తం మరిగించిన మారణహెూమ దుర్ఘటన

మొదటి ప్రపంచ యుద్ధం మిగిల్చిన గాయాలకు లేపనాలు రాస్తున్న వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రుల రోదనలు మిన్నంటుతున్న అకాలాలవి. ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుకున్న క్షణాలవి. అంటువ్యాధులు వెంటాడుతున్న అనారోగ్య రోజులవి. జాతీయ స్వాతంత్ర్యోద్యమం పుంజుకుంటున్న గడియలవి. 13 లక్షల భారత జవాన్లు విదేశాల్లో సేవలందిస్తూ పడిన వేదనలను గుర్తు చేసుకుంటున్న విపరీత పరిస్థితులవి. 43,000 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసి, విషాదంలో మునిగిన నిమిషాలవి. దుష్ట బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పిడికిలి బిగించి గర్జిస్తున్న గళాల సమయమది. చట్ట విరుద్ధంగా చేసిన రౌలట్ చట్టాన్ని బూచీగా చూపుతూ అణచివేతలు, అకారణ అరెస్టులు, అక్రమ నిర్బంధాలు, అసత్య అనుమానిత అరెస్టులకు తెగబడిన తెల్ల దొంగలకు వ్యతిరేకంగా భారతీయుల కడుపులు ఉడికిపోతున్న సందర్భాలవి.

రౌలట్ చట్టం (బ్లాక్ చట్టం) గూర్చి పూర్తిగా అవగాహన లేని సామాన్య అమాయక అమృత్సర్ నగరవాసులు స్వర్ణదేవాలయ సమీపానగల జలియన్వాలా భాఘ్(భాఘ్ అనగా గార్డెన్ లేదా పూల తోట)లో 13 ఏప్రిల్ 1919 రోజున బైసాఖీ పర్వదినం శుభ వేళలో శాంతియుతంగా సమావేశం ఏర్పాటు చేయడంతో 10,000లకు పైగా పురుషులు, స్త్రీలు, పిల్లలు ఆ సమావేశానికి హాజరై రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసన గళాలను విప్పడానికి ప్రయత్నిస్తున్న సమయం, సందర్భం అది. ఈ సమావేశం గూర్చి సమాచారం అందుకున్న బ్రిగేడియర్-జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ ఆవేశంతో జలియన్వాలా భాఘ్ ప్రాంతానికి తమ సాయుధ సైన్యంతో చేరి అమాయక ప్రజలను చుట్టుముట్టి ప్రవేశ ద్వారం వద్ద పరుగెత్తుతున్న ప్రజలపై కాల్పులు జరపడానికి ఆదేశాలివ్వడంతో నిర్దాక్షిణ్యంగా 10 - 12 నిమిషాల పాటు 1,650 రౌండ్ల కాల్పులు జరపడంతో శవాలు దిబ్బలు, గాయపడిన వారి హాహాకా రాలు మిన్నంటాయి. ఈ దుర్మార్గపు దుశ్చర్యకు 379 మంది ప్రాణాలు అర్పించగా, 1,200 మంది గాయపడడం జరిగింది. భారత జాతీయ కాంగ్రెస్ వివరాల ప్రకారం దాదాపు 1,000కి పైగా మరణించినట్లు, 1,500 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తున్నది. ఈ అక్రమ నరమేధ దుర్ఘటనతో రగులుకున్న స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాలు ఎగిసి పడ్డాయి. భగత్ సింగ్ లాంటి లక్షల మంది భారతీయ దేశభక్తుల్లో ఆవేశం రాజుకున్న దుర్ఘటన జలియన్వాలా భాఘ్ నరమేధ ఉదంతం. ఈ దుర్ఘటన అనంతరం అదే స్థలంలో స్మారక స్థూపం నిర్మించాలని నాటి కాంగ్రెస్ తీర్మానం చేయడం, 1960 ఏప్రిల్ 13న స్మారక స్థూపం ప్రారంభం కావడం గూర్చి మనకు తెలుసు. జలియన్వాలా భాఘ్ మారణకాండ రగిల్చిన అఖండ జ్వాలలు, భవన గోడలపై బులెట్లు తగిలిన గుర్తులు, కాల్పుల భయానికి దుక్కుతోచని స్థితిలో తోట బాయిలో దూకి మరణించిన విషాదకర దృశ్యాలు నేటికీ దేశభక్తుల మదిలో రగులుతూనే ఉన్నాయి. ఏనాటికీ మరిచిపోలేని అమానవీయ రాక్షస డైయ్యర్ అహంకారాన్ని తమ మనసుల్లోనే గోరీ కట్టిన భారతీయులు నేటికీ వలస పాలకులను శత్రువులుగానే చూస్తున్నారు. ఈ నరమేధ దుర్ఘటన, అమాయకుల ప్రా ణ త్యాగాల పునాదుల మీద స్వాతంత్ర్య పోరాటం ఉవ్వెత్తున ఎగిసి పడ డంతో తెల్ల దొంగలు పారిపోక తప్పని పరిస్థితులు ఏర్పడడం జరిగిందని గమనించాలి. ఈ మారణహెూమం బ్రిటీష్ పాలకుల దురహం కారానికి నిదర్శనంగా నిలుస్తున్నదని, వారి పాలనపై ప్రతి భారతీయుడు కత్తి దూసే పరిస్థితులు రావడం జరిగిందని, స్వాతంత్ర్య స్వేచ్ఛకు ద్వారాలు తెరుచుకోవడం ప్రారంభమైందని గుర్తుంచుకోవాలి. జలియన్వాలా భాఘ్ అమర వీరులకు మనస్ఫూర్తిగా నివాళులు సమర్పిద్దాం, జై హింద్ అంటూ నినదిద్దాం.

# ఫలిస్తున్న డా॥ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు

20వ శతాబ్ది సంస్కర్తలలో గొప్ప దార్శనికుడు డా॥ భీమారావు రామ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని, ఈ రోజు ది. 14-04-2025న దేశ విదేశాలలో ఘనంగా జరుపుకుంటున్నారు. దేశ ప్రగతికి మూలమైన ఆయన దార్శనికత రాజ్యాంగం ద్వారా ప్రభవిస్తుంది. ఆయన ఆశించినట్లుగానే దేశప్రజలు తామెవరిమో అర్థం చేసుకోవటంతోనే నిజమైన సామాజికాభివృద్ధి సాధ్యపడుతుంది.భూమిపై మానవులు ఒక్క తండ్రి-తల్లి ద్వారానే విస్తరిస్తున్నారనేది సార్వత్రిక సత్యం. అందుచేత ఏదేశ ప్రజలైన వారి పూర్వీకుల ఆనవాళు కొంతమేరకైనా చెపుతారు. కాని, మన భారతదేశ ప్రజలకు మూల పురుషుడు ఎవరు అనే ప్రశ్నకు సమాధానం స్పష్టంగా ఎవరూ వివరించలేరు. కాని డా॥బి.ఆర్. అంబేద్కర్ గారి రచనలన్నీ ఈ ప్రశ్నకు సమాదానం చెప్పటానికే కృషిచేశాయి. ఎందుకంటే, సహజమైన మానవ పుట్టుకలకు పౌరాణిక అవతారాలతో, మానవాతీత శక్తులతో పుట్టామని విశ్వసింపచేయటం వలన, ప్రజలు తమ పూర్వీకుల సహజమైన మూలాలను మరచిపోవటం జరిగింది. ఇలా ఎందుకు జరిగిందనే విషయాలు అర్ధంకాక, అవాస్తవాలతో ఎలా బ్రతుకు తున్నామో తెలియక ఆత్మనూన్యతకు గురవుతున్నారు.అందుచేత, మన భరత ఖండంలో ఉన్న ప్రజలు ఏఏ జాతులకు సంబంధించిన వారో, అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఒకసారి క్లుప్తంగా గుర్తుచేసుకోవటం ద్వారా ప్రజలలో ఉన్న సామాజిక అబద్రతను తొలగించే అవకాశం ఉంటుంది. ఏభాష, ఏప్రాంతానికి, ఏకాలానికి చెందినవారమో తెలియకపోయినా, దేశంలోని మెజారిటీ ప్రజలు బ్రహ్మ దేహంలోని నాలుగు భాగాలనుండి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాల వారముగా పుట్టామని భావిస్తున్నారు. అలాగే, తమ మధ్య అనేక మిశ్రమజాతుల వారు కూడా పుట్టారని విశ్వసిస్తున్నారు. మనదేశ ఆది దేవుడు బ్రహ్మ అని ఆయననుండి వచ్చిన తాముతప్ప, వేరే ఎవరూ ఈ భూగోళంపై లేరనే ఆలోచన, ఆనాడు ఉన్న కొద్దిమంది ప్రజలలో బలంగా కల్పించబడటమే కాక, నేటికీ ఉనికిలో ఉండేలా చేయబడింది.కాని, మధ్యాసియాలో సృష్టికర్తయైన దేవుడు ఎన్నుకున్న ప్రజలమని చెప్పుకునే యూదు పరదేశు లు (మాలాహ్), క్రీ.పూర్వం 700ల సంవత్సరాల కాలంలో, భరత ఖండంలోనికి వచ్చి నివసిస్తున్నారు. వీరి తదుపరి క్రీ.శకం 500ల సం॥రాల కాలంలో యెమెన్ దేశంనుండి ఓడలలో ప్రయాణిస్తూ, ప్రమాదానికి గురై, మలబార్ తీరప్రాంతానికి కొందరు యూదులు చేరారు. వారు కేరళ రాజులచేత శాసనబద్ధమైన పంచములు (5వ వర్ణంవారు)గా మనంగా కీర్తింపబడ్డారు. ఈ విషయానికి సంబందించిన శాసనాలను మన దేశ ప్రధాని గౌ॥లు నరేంద్రమోడిగారు ఇశ్రాయేలు దేశ పర్యటన సందర్భంగా వెలుగులోనికి తెచ్చారు. అలాగే, ఇతర సముద్రతీర ప్రాంతాలకు వచ్చిచేరిన యూదులలో కొందరు నంబూద్రి, చిత్పవన్, గౌడసారస్వత బ్రాహ్మణులుగా కూడా గుర్తింపు పొందారు. వీరు కూడా బ్రహ్మనుండి ఉద్భవించినట్లుగానే భావింపబడ్డారు. అలాగే క్రీ.శ 540వ సం॥రంలో, కన్నడరాష్ట్రంలో బాదామీ, తూర్పు చాళుక్యుల మూలపురుషుడైన చాళుక్యుడు బ్రహ్మ చేతులనుండి పుట్టాడు. కాని, ముందు తెలిపిన నాలుగు వర్ణాలతో పాటు యూదులు, చాళుక్యులతో కూడినరెండువర్ణాల వారు గుర్తింపులోనికి రాలేదు.యూరప్నుండి వచ్చిన గ్రీకులు (యవనులు), బాబిలోన్-పర్షియా (ఇరాన్-ఇరాక్), టర్కీ (తురుష్కులు), ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికా ఖండంలోని ఈజిప్టు (మిశ్రాయిము, ఐగుప్త) సంబంధులు, కనానీయులైన హిత్తియులు, కూషూ (ఇథియోపియా) దేశానికి చెందిన కుషాణులనబ డిన కాడ్ ఫైసస్ వారసులైన ది గ్రేట్ కనిష్కుడు మొదలైన వారి సంతానం, భరత



ఖండంలోనికి ప్రవేశించి ఇక్కడే స్థిరపడ్డారు. దక్షిణా ఫ్రికా రాజధాని లింపోపో దగ్గర, మాదిగ అనే పేరుగల ప్రజలు నివశిస్తున్నారు.వారి మాదిగ అనే జాతి పేరును, మన దేశంలో, తెలుగుభాష మాట్లాడే మాదిగ సామాజిక వర్గంవారు మాత్రమే, కులం గుర్తింపు చిహ్నంగా ఉ పయోగిస్తున్నారు. ఇలా అనేక భాషలు మాట్లాడే స్వదేశీ-విదేశీ జాతుల మధ్య మరికొన్ని మిశ్రమవర్ణాలు, కులాలు, ఉపకులాలు, తెగలు, సంస్కృతులు దేశమంతటా విస్తరించాయి. వీరందరివలే శ్రీలంక ద్వీపవాసులు కూడా మన ఖండానికి వలస వచ్చారు. క్రీ.పూ 500ల సం॥రాల నాటి శ్రీలంక ద్వీపవంశ గ్రంధం ప్రకారం శ్రీలంకలోని అనురాధపురంలో రావణ మహారాజు జన్మించాడు. ఆయన తండ్రి పేరు వైశ్రవ్వ, తాతపేరు వులస్య. వులస్యుడు బ్రహ్మ మనస్సులోనుంచి వుట్టాడు. వీని నంతానం ఏడవ వర్ణంగా గుర్తించవచ్చు.రావణుని ఆర్కసూత్ర గ్రంధం ప్రకారం, ఆర్క సంహిత వైద్యశాస్త్రం, పిల్లల మనోవిజ్ఞానశాస్త్రం, రత్నశాస్త్రం, అదృశ్య నడకగల మాయా శాస్త్రం, ఖగోళశాస్త్రం, సంగీతశాస్త్రం, రాజనీతిశాస్త్రం, ఆకాశంలో పయనించే యాంత్రిక వుష్పక విమానశాస్త్రం, వస్తు గరిమనాభిశాస్త్రం, పాసుపతాస్ర అణ్వాయుధ శాస్త్రం మొదలైన 10ది రకాల అమోఘమైన విజ్ఞాన శాస్త్రాలను ఆవిష్కరించిన ఘనుడు రావణుడు. అందుచేత ఆయనను 10ది తలలుగల దశగ్రీవగా మన దేశస్తులు పూజిస్తున్నారు. ఆశ్యర్యకర మైన విషయమేమంటే కన్యకుబ్జ బ్రాహ్మణులు, నచోర బ్రాహ్మణులు, మధుర ప్రాంతంలోని సారస్వత బ్రాహ్మణులు, మధ్యప్రదేశ్లోని గోండిజాతి గిరిజన ప్రజలు, తాము రావణుడి సంతానమని చెప్పుకుంటారు. అలాగే, రావణుని జన్మస్థలం ఉత్తర ప్రదేశ్లోని బిట్రిక్ గ్రామంలో ఉందని, అక్కడే ఆయనకు గుడికట్టి ప్రతిరోజు పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే గొప్ప రాజనీతిజ్ఞుడైన రావణ మహారాజు, గొప్ప దళిత చక్రవర్తి అని వివరిస్తూ డా॥ కత్తి పద్మారావు గారు, పొన్నూరు వారు, నరికొత్త ఆలోచనలను రేకెత్తించారు.రావణుని తాత పేరు పులస్య, మనదేశంలో పులస్యకు బ్రహ్మ అనేపదం చేర్చబడి పులస్య బ్రహ్మగా మార్చబడింది. రావణుని తండ్రి వైశర్ణవ పేరుమీద వైష్ణవం అనే దార్శనికత నడుస్తుంది. అలాగే, శ్రీలంకలో యక్ష, రక్ష,నాగ, దైవ అనే నాలుగు పురాతన జాతులున్నాయి. వాటిలో రామాయణ కధకు రక్ష అనే పదం ముఖ్యాంశంగా తీసుకోబడింది. అందులో రక్ష అనే జాతి పేరు, రాక్షసగా మార్పు చేయడంతో, శ్రీలంక ప్రజలందరూ రాక్షసులనబడే వారిగా పేర్కోనబడ్డారు. యక్ష,నాగ, దైవ జాతుల వారిని దేవతలనబడే వారుగా మార్చారు. రామాయణంలోని రాముడు, సీత, రావణుల చరిత్ర గురించి థాయ్లాండ్, కాంబోడియా, చిలీ మొదలైన దేశాలలో ఒక్కో విధంగా వ్రాయబడి ఉంది. కాని మనదేశంలోవలే వర్ణం, కులం, నిలువుబొట్లు (పంగనామాలు) పెట్టుకోవడంలాంటి అక్కడ లేవు. అలాగే, రావణుడు శివుడనబడే దేవుని పూజిస్తాడని, అడ్డబోట్లు పెట్టుకునే శైవ మతస్తుడని .శ్రీలంక రావణ మహారాజు హెల జాతికి చెందినవాడు. అందుచేత సింహంహెల సింహళ దేశంగా పిలువబడుచున్నది. వారు సింహళ భాషనే మాట్లాడుతారు. హెల జాతికి చెందినవారు యూదుల ధర్మశాస్త్రం ప్రకారం మనషే గోత్రంలో హెల(హెలకీయులు) కుటుంబీకులు ఉన్నారు. అలాగే, హెలా అనే పదం, గ్రీకుభాష మాట్లాడే హెల్లేనీయు( యూదు)లకు పోలిక ఉంది. అలాగే, మధ్యాసియాలోని ఫిలిస్తీయ అనే పదం పౌలస్యగా, వులస్యగా మార్పు చెందిందనే భావన చరిత్ర పరిశోధ కులలో ఉంది.యెహూదీ (యూదు)ల మోషే ధర్మశాస్త్రం ప్రకారం, సృష్టికర్తయైన అదృశ్య దేవుడు, క్రీ.పూ. 1900ల సం॥రాల కాలంలో, ఆనాటి మానవ జాతులలో అబ్రహాంను,ఆయన సంతానమైన ఇశ్రాయేలీ యులను తనకు తాను ప్రత్యక్షపరచుకొనుటకు, తనకు సాక్ష్యార్థంగా ఎన్నుకున్నాడు. వారికి మాత్రమే భూగోళ పరిణామం, మానవుల పుట్టుపూర్వోత్తరాలు, ప్రపంచ చరిత్రంతటికి సంభందించిన ప్రామాణి కమైన వివరాలు తెలియజేసి గ్రంధస్తం చేయించాడు. వాటిలో, ఇశ్రాయేలీయులతో పరిచయం ఉన్న వందలాది భాషలు మాట్లాడే జాతుల పేర్లు, దేశాల పేర్లు, వాటి సరిహద్దు ప్రాంతాలు, ప్రకృతికి సంబంధించిన పేర్లు నేటికీ ఉనికిలో ఉన్నాయి.ఇప్పటికి 2700ల సం॥రాల క్రితం, మహాజ్ఞాని సోలోమోను మహారాజు, మన ఖండాన్ని పరిశీలించి, హెబ్రీ భాషలో హెూదు (గొప్పదేశం) అని పేరు పెట్టాడు. క్రీ.పూ400ల సం॥రాల కాలంలో, మన హెూదుఖండంలో గాంధార, ఆర్యావర్త (పారసీకుల వ్యాపారకేంద్రం), హెూదుఅనే మూడు ప్రాంతాలు ఉన్నట్లు అహెశ్వరోషు తన రాతి దైవశాసనాలలో చెక్కించాడు. ఆయనే ఐగుప్తు (ఈజిప్టు) - హెూదు దేశానికి సముద్రమార్గం కనిపెట్టాడు. ఆ కాలంలో మనఖండం ఇశ్రాయేలు, ఈజిప్టు దేశాలను అనుకొని ఉండేది. ఆ తరువాత అక్కడనుండి విడిపోయి, చైనా దక్షిణ ప్రాంతాన్ని ఢీకొని అక్కడే నిలిచిపోయింది. ఈ విషయాన్ని భూఖండాల చలన సిద్ధాంతం ద్వారా గుర్తించగలము.నేటి డిజిటల్ యుగం ప్రజలు, దేశంలో లక్షలలో ఉన్న యూదు ఇంటిపేర్లను జూయిష్ సరేనేమ్ ఇండెక్స్ సెర్చ్ తెలుసుకోవటం ద్వారా, డి ఆర్థరైబో న్యూక్లిక్ ఆసిడ్ (డి.యన్.ఏ) పరీక్షల ద్వారా, భాషా పుట్టుపూర్వోత్తరాల ద్వారా, పురావస్తు పరిశోధనల ద్వారా, తమ పూర్వీకులు యూరప్, ఆఫ్రికా, ఆసియా ప్రాంతాల నుండి వలసవచ్చారని గుర్తిస్తున్నారు. తద్వారా ఇతిహాస, పౌరాణిక, పురాణ, మానవాతీత శక్తుల వలన కలిగే వుట్టుకలకు సంబంధించిన వివరాలపై ప్రజలలో కొంత అవగాహన కలిగింది. కాని మంత్ర యంత్ర తాంత్రిక సాధనలుగల విగ్రహారాధక తత్వాన్ని ఆధారంచేసుకొని ఉనికిలో ఉన్న, వర్ణ,కుల సామాజిక ముద్రను ప్రతి తరంలోని ప్రజలు అసంకల్పితంగా హత్తుకుంటూనే ఉన్నారు.నేటి డిజిటల్, ఆర్టిఫిషియల్ (ఏ.ఐ) మొదలైన విజ్ఞాన శాస్త్రాలు, వ్యాపార ధోరణులచేత అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారు. తద్వారా ప్రజలలో సామాజిక పరివర్తన పెరగటంతో, తమ అగ్ర భావజాలాన్ని తెలియజేసే పాటలు, ప్రదర్శనలు చేయటం మానివేస్తున్నారు. అలాగే రోజంతా వర్ణం కులం మతం గురించి ఆలోచించే అవకాశంలేని సరికొత్త అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఈ విధమైన దేశాభివృద్ధిని కాంక్షించిన డా॥బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలు నేడు వేగంగా ఫలిస్తున్నాయి. అలాగే, పౌరస్పృహను పెంపొందిస్తున్నాయని, ఆయన జన్మదినం సందర్భంగా సంతోషించే అవకాశం మనకు లభించింది.

బండారు దేవరాజు, 9949145133

# చంద్రుడిపై మానవ వ్యర్థాలు.. తొలగించడం కోసం ఐడియా కావాలి

## రూ.25 కోట్ల ప్రైజ్ మనీ: నాసా ఆఫర్

వాషింగ్టన్: చంద్రుడిపై దాగిఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు ఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 సంవత్సరాలుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా జాబిల్లిపై తమ వ్యోమగాములను పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే 3 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది.నాసా 1969 నుంచి 1972 మధ్యకాలంలో ఆపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను (%ూజాూశీశ్రీశ్రీశీ ఖరీతీశీఝఙ్‌ం%) చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లి నుంచి కొంత నమూనా తీసుకువచ్చాయి. అయితే.. లూనారీ మాడ్యూల్‌లో నిల్వ ఉంచే స్థల పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది. వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్లు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిపింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడినుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలోపెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనారీ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఐడియాలు ఇవ్వాలంటూ ఆహ్వానం పలికింది. ఈ ఛాలెంజ్‌లో గెలిచిన వారికి 3 మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది.

చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధింత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామ పైకి మానవులను తీసుకెళ్లడం.. అక్కడ వారి జీవన విధానాన్ని మెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.



# 14న హర్యానాకు ప్రధాని మోడీ

■ అంబేద్కర్ జయంతి ఏడుకలలో పాల్గొననున్న ప్రధాని ■ 12 ఏప్రిల్, 2025ప్రింట్ న్యూస్ ఫేస్బుక్ ట్విట్టర్ లింక్డ్ఇన్
■ హిసార్ నుండి అయోధ్యకు వాణిజ్య విమానానికి ఆరంభోత్సవం ■ హిసార్ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శంకుస్థాపన ■ యమునానగర్లో 800 మెగావాట్ల ఆధునిక థర్మల్ విద్యుత్ యూనిట్ కుశంకుస్థాపన
■ భారతమాల పరియోజన కింద రేవారీ బైపాస్ ప్రాజెక్టును ప్రారంభోత్సవం

న్యూఢిల్లీః అంబేద్కర్ జయంతి సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 14న హర్యానాను సందర్శిస్తారని పిఎంఓ ప్రకటన విడుదల చేసింది. . ఆయన హిసార్కు వెళ్లి ఉదయం 10:15 గంటల ప్రాంతంలో హిసార్ నుండి అయోధ్యకు వాణిజ్య విమానాన్ని జెండా ఊపి, హిసార్ విమానాశ్రయం యొక్క కొత్త టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఆయన ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు.

ఆ తర్వాత, మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో, యమునానగర్లో అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు మరియు ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

విమాన ప్రయాణాన్ని సురక్షితంగా, సరసమైన ధరకు, అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధానమంత్రి హిసార్లోని మహారాజా అగ్రసేన్ విమానాశ్రయం యొక్క రూ.410 కోట్ల విలువైన కొత్త టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఇందులో అత్యాధునిక ప్యాసింజర్ టెర్మినల్, కార్గో టెర్మినల్ మరియు %ూఱజ% భవనం ఉంటాయి. హిసార్ నుండి అయోధ్యకు మొదటి విమానాన్ని కూడా ఆయన జెండా ఊపి ప్రారంభిస్తారు. హిసార్ నుండి అయోధ్యకు (వారానికి రెండుసార్లు) షెడ్యూల్ చేయబడిన విమానాలు, జమ్మూ, అహ్మదాబాద్, జైపూర్ మరియు చండీగఢ్లకు వారంలో మూడు విమానాలు, ఈ అభివృద్ధి హర్యానా విమానయాన కనెక్టివిటీలో గణనీయమైన ముందడుగు వేస్తుంది.

విద్యుత్తును చివరి మైలుకు చేరుకునే దార్శనికతతో పాటు, ఈ ప్రాంతంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను పెంచడం ద్వారా, యమునానగర్లోని దీన్బంధు ఛోటు రామ్ థర్మల్ పవర్ ప్లాంట్ యొక్క 800 మెగావాట్ల ఆధునిక థర్మల్ పవర్ యూనిట్కు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. దాదాపు రూ.8,470 కోట్ల విలువైన 233 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ యూనిట్ హర్యానా ఇంధన స్వయం సమృద్ధిని గణనీయంగా పెంచుతుంది మరియు రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందిస్తుంది.

గోబర్ధన్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడం అంటే, ఆర్గానిక్ బయో-ఆగ్రో



రిసోర్సెస్ ధన్ను గాల్వనైజింగ్ చేయడం ద్వారా, ప్రధానమంత్రి యమునానగర్లోని ముకరబ్పూర్లో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్కు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 2,600 మెట్రిక్ టన్నులు మరియు ఇది సమర్థవంతమైన సేంద్రీయ వ్యర్థాల నిర్వహణకు సహాయపడుతుంది, అదే సమయంలో స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి మరియు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

భారతమాల పరియోజన కింద దాదాపు రూ.1,070 కోట్ల విలువైన 14.4 కి.మీ రేవారీ బైపాస్ ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇది రేవారీ నగరంలో రద్దీని తగ్గిస్తుంది, ఢిల్లీ-నార్నౌల్ ప్రయాణ సమయాన్ని దాదాపు ఒక గంట తగ్గిస్తుంది మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక మరియు సామాజిక కార్యకలాపాలను పెంచుతుంది.

# పపువా న్యూగినియాలో భూకంపం



పనవూ: పపువా న్యూ గినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది.

**భూకంప సహాయక చర్యల్లో భారత రోబోటిక్ మ్యూల్స్**

దాదాపు ఒక నిమిషం పాటు భూమి కంపించిందని స్థానికంగా ఉన్న ఒక రిసార్ట్ నిర్వాహకుడు తెలిపారు. అయితే, తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. పపువా న్యూ గినియా లో భూకంపాలు సర్వసాధారణమే. అయినప్పటికీ ఈ ప్రకృతి విపత్తు కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక, ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఒక్క మయన్మార్‌లోనే మూడువేల మందికిపైగా చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడగా పలువురు గల్లంతయ్యారు.

# బంగ్లాదేశ్‌లో ఏదో జరుగుతోంది

■ క్షణ క్షణం దేశంలో కీలక పరిణామాలు.. ■ ఐదుగురు కీలక ఆర్మీ అధికారుల హౌజ్ అరెస్ట్..
■ ఆర్మీ చీఫ్ రష్యా పర్యటనలో ఉండగా ఘటన.. ■ ఐదుగురు ఆర్మీ చీఫ్ మద్దతుదారులుగా నివేదికలు..

ఢకా : బంగ్లాదేశ్లో మహ్మద్ యూనస్ తన పట్టు నిలుపుకునేందుకు గేమ్స్ ఆడుతున్నాడు. ముఖ్యంగా, లౌకికవాదిగా, మాజీ ప్రధాని షేక్ హసీనాకు నమ్మకస్తుడిగా ఉన్న ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ని ఆ పదవి నుంచి దించేందుకు పాకిస్తాన్ ఐఎస్ఐ, అక్కడి మతోన్మాద సంస్థలు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ రష్యా పర్యటనలో ఉండగా, అతడి మద్దతుదారులైన ఆర్మీ అధికారులను హౌజ్ అరెస్ట్ చేశారు. ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ మద్దతుదారులను టచ్ చేశారంటే, నేరుగా ఆయననే సవాల్ చేసినట్లు.

ఈ పరిణామాలను బట్టి చూస్తే బంగ్లాదేశ్లో పెద్దగా ఏదో జరగబోతున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ సైన్యంలోని ఐదుగురు కీలకమైన సీనియర్ అధికారుల్ని ఢాకా కంటోన్మెంట్లో నిర్బంధించారు. ఇందులో ఇద్దరు బ్రిగేడియర్లు, ఒక కల్నల్, ఒక లెఫ్టినెంట్ కల్నల్, ఒక మేజర్ ఉన్నారు. వీరిని వారి అధికారిక నివాసాలకే పరిమితం చేశారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఐదుగురు అధికారుల గుర్తింపును బహిరంగంగా వెల్లడించలేదు. భారత ఏజెన్సీలు ఐదుగురిని గుర్తించాయి. వారిలో బ్రిగేడియర్ జనరల్ ఎస్ ఎం జకారియా హుస్సేన్ (ఇంజనీర్స్ బ్రిగేడ్), బ్రిగేడియర్ జనరల్ ఇమ్రాన్ హమీద్ (ఇన్ఫాంట్రీ బ్రిగేడ్) ఉన్నారు. హమీద్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఏడీసీగా పనిచేశారు. రాపిడ్ యాక్షన్ బెటాలియన్ నుండి కల్నల్ అబ్దుల్లా అల్-మోమెన్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ నుండి లెఫ్టినెంట్ కల్నల్ మొహమ్మద్ రిద్వానుల్ ఇస్లాం,తూర్పు బెంగాల్ రెజిమెంట్ నుండి మేజర్ మొహమ్మద్ నోమాన్ అల్ ఫరూక్లను నిర్బంధించారు. వీరంతా ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్కి మద్దతుదారులు.

గత రెండు రోజులుగా వీరిపై నిఘాను ఉంచారు. వారి కార్యకలాపాలను పరిమితం చేయడంతో పాటు, విధుల నుంచి వీరిని తొలగించారు.





అంతేకాకుండా అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (%×జు%) అధికారులపై అభియోగాలు నమోదు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వస్తున్న సమాచారం ప్రకారం, ముందుగా ఆర్మీ చీఫ్ జమాన్ మొదట్లో వీరిని నిర్బంధించేందుకు అనుమతి ఇవ్వలేదని, ఐసీటీ వారిపై తీర్మానాలను సమర్పించిన తర్వాత హౌజ్ అరెస్ట్కి అధికారాలు ఇచ్చినట్లు నివేదికలు వెలువడ్డాయి. వీరంతా దేశం వదిలి వెళ్లకుండా కఠినమైన నిఘాలో ఉంచినట్లు తెలుస్తోంది.

# 85వేల వీసాలు ఇచ్చిన చైనా..

### భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్
### పర్యటక రంగానికి ఊతం ఇచ్చేలాఅడుగులు
### ఆ క్రమంలోనే ఇండియన్స్కు భారీ సంఖ్యలో వీసాల జారీ





న్యూఢిల్లీ: సరిహద్దు విషయంలో భారత్-చైనా మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కనిపిస్తుంటుంది. అయితే ఇటీవల ఆ వైఖరిలో మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారత్వైపు చైనా స్నేహహస్తాన్ని చాస్తోంది. ఈ క్రవ ంలోనే విదేశీ పర్యటకులను ఆకట్టుకునేలా.. మరీ ముఖ్యంగా తమ దేశంలో భారతపౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. దానిలో భాగంగా ఏప్రిల్ 9 వరకు 85వేల వీసాలు జారీ చేసిం ది. ఈ మేరకు మనదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ వెల్లడించారు."భారత్లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈ ఏడాది ఏప్రిల్ 9 వరకు భారతీయులకు 85వేలకుపైగా వీసాలు జారీ చేశాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి" అని ఫీహాంగ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మార్చిలో కూడా ఆయన ఈ తరహా పోస్టు చేశారు. అప్పటికే 50వేల వీసాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీసా ధరలపై తగ్గింపును డ్రాగన్ మరో ఏడాది పొడిగించిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది.

చైనా ( ను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం అప్పట్లో వెల్లడించింది. గతేడాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ.4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8,800 చెల్లించాల్సి ఉంటుంది.గత అక్టోబర్ నుంచి చైనా నుంచి సానుకూల వైఖరి కనిపిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించుకోవడం కోసం భారత్ చైనా ఆ నెలలోనే కీలక గస్తీ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల భారత ఆర్థిక వృద్ధి అమోఘం అంటూ చైనా కాన్సుల్ జనరల్ జువీ కొనియాడిన సంగతి తెలిసిందే. హిందీ చినీ భాయ్ భాయ్' అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఇక అమెరికా ప్రతీకార సుంకాల వేళ చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ భారత్కు స్నేహహస్తం చాచారు. భారత్తో కలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేసే సమాజాన్ని నిర్మించాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

### చైనా దిగిరాక తప్పదు..

# ట్రంప్ సుంకాల దెబ్బ..

### ప్రపంచ దేశాలతో దోస్తికి చైనా ప్రయత్నాలు



వాషింగ్టన్ః అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ విధించిన 145 శాతం సుంకాలపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తీవ్రంగా విమర్శించారు. ఈ సుంకాలను ఆయన "ఏకపక్ష బెదిరింపులు"గా అభివర్ణించారు. ట్రంప్ తీసుకున్న ఈ చర్యలను ఎదుర్కొనేందుకు జిన్‌పింగ్ యూరోపియన్ యూనియన్ తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇదే సమయంలో, అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిగా, చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతం వరకు పెంచినట్లు తెలిపారు.

అమెరికా అధిక మొత్తంలో సుంకాలు విధించిన నేపథ్యంలో.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తొలిసారిగా స్పందించారు. "ట్రంప్ విధించిన 145 శాతం సుంకాలు పూర్తిగా బెదిరింపులే తప్ప న్యాయసమ్మతమైన చర్యలు కావు. అమెరికా నిర్ణయాలు ఏకపక్షంగా ఉన్నాయి. దీంతో అంతర్జాతీయంగా సంబంధాలు క్షీణిస్తాయి. ఇది సమంజసమైన వ్యవహారంగా చూడలేం. ఈ పరిస్థితిలో ట్రంప్‌నకు వ్యతిరేకంగా యూరోప్ దేశాలు మాతో చేతులు కలపాలి. తమ అంతర్జాతీయ బాధ్యతల్ని గుర్తుంచుకుని యూరోపియన్ యూనియన్ మద్దతు చూపాలి. అందరం కలసి అమెరికాకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం చేయాలి" అని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఎగుమతులు చేసే చైనా.. వాస్తవానికి ట్రంప్ అధిక మొత్తంలో పన్నులు విధించడంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు చైనా తన పొరుగు దేశాలతో బంధాలను మరింత బలోపేతం చేయాలని భావిస్తోంది. ఇప్పటికే భారతదేశం వైపు స్నేహ హస్తం చాచింది. ఈ లక్ష్యంతోనే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ విస్తృత పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 14 నుండి 18 వరకు జిన్‌పింగ్ వియత్నాం, కంబోడియా, మలేసియా దేశాల్లో పర్యటించనున్నారని చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ మూడు దేశాలూ ఆసియాన్ సమాఖ్యకు సభ్యదేశాలే. చైనా, ఆసియాన్ దేశాల మధ్య సంవత్సరానికి సుమారు 962 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతోంది. ఇందులో 575 బిలియన్ డాలర్ల మేర చైనా ఎగుమతులే ఉంటాయి.ఇక ట్రంప్ కూడా వియత్నాం, కంబోడియాలపై భారీగా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ట్రంప్.. వియత్నాంపై 46 శాతం, కంబోడియాపై 49 శాతం సుంకాలు విధించారు. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ తన పర్యటనల్లో ఆయా దేశాధినేతలతో చర్చలు జరిపే అవకాశం ఉంది. ఈ చర్చలలో ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

ఇంకోవైపు.. ట్రంప్ విధించిన సుంకాలకు ప్రపంచంలోని చాలా దేశాలు సంయమనంతో స్పందించాయి. కానీ చైనా మాత్రం, అమెరికా విధించిన సుంకాలకు తీవ్రంగా ప్రతిస్పందించింది. వాషింగ్టన్ మీద 84 శాతం పన్నులు విధించింది. ఫలితంగా, అమెరికా కూడా చైనాపై విధిస్తున్న మొత్తపు సుంకాలను 145 శాతానికి పెంచింది. కానీ ట్రంప్ అప్పుడే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు. ఒక అడుగు ముందుకేసి, ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల గడువు ఇస్తూ.. సుంకాలను నిలిపివేశారు. కానీ చైనాకు మాత్రం ఎటువంటి మినహాయింపు ఇవ్వలేదు. దీని వల్ల అమెరికాలో చైనా నుంచి దిగుమతయ్యే ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి, ఇతర దేశాల సరుకులతో పోల్చితే చైనా ఉత్పత్తుల రేట్లు ఆకాశానంటుతున్నాయి.

# దేశం, ప్రపంచం ప్రేరణ ఛత్రపతి శివాజీ

### ప్రతీ భారతీయుడికి ఆతని గురించి బోధించాలి.. వర్ధంతి సభ లో కేంద్ర మంత్రి అమిత్ షా



ముంబైః ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.

# వక్ఫ్ ఆందోళనలు హింసాత్మకం

■ రక్త సిక్తంగా మారుతున్న బెంగాల్ ■ ముగ్గురు మృతి.. పలువురికి గాయాలు
■ తండ్రికొడుకులను నరికి చంపిన నిరసనకారులు ■ గాయపడ్డ 18 మంది పోలీసులు
■ కేంద్ర బలగాలను మోహరించాలని కోర్టు ఆదేశం..

కోల్కతాః వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్లో నిర్వహిస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా ముర్షిదాబాద్ ప్రాంతంలో హింస పెరిగింది. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించినట్లు పోలీసులు శనివారం తెలిపారు. నిరసనకారులు ఇద్దరు తండ్రికొడుకులను నరికి చంపారు. ముస్లిం మెజారిటీ ఉన్న ముర్షిదాబాద్లో శుక్రవారం జరిగిన హింసాకాండకు సంబంధించి 118 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

మృతుల్లో ఇద్దరు ఘర్షణల్లో మరణించగా, ఒకరు కాల్పుల్లో మరణించినట్లు లా అండ్ ఆర్డర్ డీజీపీ జావేద్ షమీమ్ తెలిపారు. శుక్ర, శనివారాల్లో హింసాత్మక దాడులు ఎక్కువ కావడంతో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జంగిపూర్లో కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశించింది. మరోవైపు, వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ త్రిపురలో ఉనకోటి జిల్లాలో జరిగిన ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో 18 మంది పోలీసులు గాయపడ్డారు.

శుక్రవారం వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాస్, హుగ్లీ జిల్లాల్లో హింస చెలరేగింది. పోలీస్ వ్యాన్తో సహా పలు వాహనాలకు ఆందోళనకారులు నిప్పుపెట్టారు. భద్రతా బలగాల పైకి రాళ్లు విసిరారు. రోడ్లను దిగ్బందించారు. శుక్రవారం, ముర్షిదాబాద్ జిల్లాలో రైల్వే స్టేషన్పై దాడి చేసి, కంట్రోల్ రూంని ధ్వంసం చేశారు. ఉద్యోగుల వాహనాలకు నిప్పు పెట్టారు.

ఈ అల్లర్ల నేపథ్యంలో, సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. బెంగాల్లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని హామీ ఇచ్చారు. అందరూ శాంతియుతంగా





ఉండాలని కోరారు. తమ పార్టీ బిల్లును వ్యతిరేకించింది, కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని, కాబట్టి మీకు కావాల్సిన సమాధానాన్ని కేంద్రం నుంచి తీసుకోవాలని అన్నారు.

మరోవైపు, పశ్చిమ బెంగాల్లో తృణమూల్ ప్రభుత్వం, మమతా బెనర్జీపై బీజేపీ ధ్వజమెత్తుతోంది. బెంగాల్లో బీజేపీ అధికారంలో ఉంటే మైనారిటీల్లో ఒక వర్గం చేస్తున్న విధ్వంసాన్ని కేవలం 5 నిమిషాల్లో అణిచివేస్తామని బీజేపీ రాష్ట్ర చీఫ్ సుకాంత మజుందార్ అన్నారు. బుజ్జగింపు రాజకీయాల వల్ల మమతా బెనర్జీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ హింసకు కారణమని కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ ఆరోపించారు.





# కాంగ్రెస్‌కు ఈడీ షాక్

### నేషనల్ హెరాల్డ్ కేసులో రూ.661కోట్ల ఆస్తులు స్వాధీనం
### డల్లీ, ముంబయి, లఖ్నవూలో ఉన్న స్థలాలకు నోటీసులు

న్యూఢిల్లీః కాంగ్రెస్కు సంబంధించిన నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. దిల్లీ, ముంబయి, లఖ్నవూలో ఉన్న రూ. 661కోట్ల విలువైన స్థలాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు రిజిస్ట్రార్లకు నోటీసులు పంపింది. ఈ మేరకు దిల్లీలోని హెరాల్డ్ హౌజ్, ముంబయిలోని బాంద్రా, లఖ్నవూలోని బిశ్వేశర్ నాథ్ రోడ్లోని మూడు ప్రాంతాలకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఈడీ పేర్కొంది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం ) 2002 రూల్ 5(1), సెక్షన్ 8 ప్రకారం జారీ చేసినట్లు వివరించింది. కాగా, 2023లోనే ఈ స్థలాలను ఈడీ అటాచ్ చేసుకుంది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంబంధిచిన ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉన్నారు.

**ఏంటీ కేసు?** కాంగ్రెస్కు చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రిక, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థలో మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంబంధించిన యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ సంస్థకు చెందిన రూ.2000 విలువైన స్థలాలను కేవలం రూ.50 లక్షలకే దక్కించుకున్నట్లు తేలింది. నేషనల్ హెరాల్డ్ బకాయి ఉన్న రూ.90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును పొందేందుకు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరపూరితమైన కుట్ర పన్నారని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి గతంలో ఆరోపించారు. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన షేర్ హెూల్డర్లుగా ఉన్నారు. వీరిద్దరికి 38శాతం వాటా ఉంది

సూర్య
విజయవాడ
ఆదివారం
13 ఏప్రిల్ 2025




## రేవంత్ రెడ్డి పరిపాలన బాగుంది.. ఆయనే కొనసాగుతారు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పాలనపై విమర్శలు గుప్పిస్తూ మంత్రి శ్రీధర్ బాబు బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పై భరోసా వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ గతంలో చేసిన తప్పిదాలను ప్రజలు మర్చిపోలేరని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన బాగుంది ఆయనే కొనసాగుతారు అంటూ స్పష్టంగా తెలిపారు. ఇక బీజేపీ ఎంపీ అరవింద్ పై విమర్శలు చేస్తూ, అరవింద్ నిద్రలో కలలు కంటున్నట్లు ఉన్నారు అన్నారు.బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. గత పదేళ్ల పాలనలో కేటీఆర్ 10 నుండి 15 వేల కోట్ల వరకు బ్రోకర్లకు పంపించాడని, దాని మీద ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. మేము మర్చంట్ అంటున్నాం.. ఆయన బ్రోకర్ అంటున్నారు, అంటూ విమర్శించారు. మీలాగా మేము 12 శాతం వడ్డీకి రుణాలు తీసుకోలేదు అంటూ ఎద్దేవా చేశారు. మూసి వరదల సమయంలో ప్రజలను రెచ్చగొట్టిందెవరో, అడ్డుకున్నదెవరో ఇప్పుడైనా బీఆర్ఎస్ చెప్పాలన్నారు.హరితహారం పేరుతో 9 వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ ఎన్ని చెట్లు మిగిలాయో చెప్పాలన్నారు. 207 చెట్లు సచివాలయ నిర్మాణానికి కొట్టారని, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటారా? అని ప్రశ్నించారు. 111 జీఓతో 12 లక్షల చెట్లు కొట్టారు, కానీ నేటికీ గ్రీన్ స్టేట్ కాలేదు అన్నారు. నియోపోలీస్ లో చెట్లు కొట్టడం, భూముల అమ్మకాలు అన్నీ ప్రజలకు చెబుతూ వస్తున్నారు అని మంత్రి అన్నారు. రాయదుర్గం, మొకిల, ఖానామేట్ ప్రాంతాల్లో భూములు విక్రయించినప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.
కాళేశ్వరం ప్రాజెక్టులో రీస్ట్రక్చరింగ్ లోన్ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకులకు వాటర్ ట్యాక్స్ వసూలు చేసి కడతాం అని చెప్పినదే తప్ప మరొకదేమీ కాదన్నారు. మిషన్ భగీరథలోనూ ఇదే తంతు కొనసాగిందని, గ్రామీణ ప్రాంతాల్లోకి నీళ్లు ఇచ్చి రూ.12 వసూలు చేస్తామంటూ బ్యాంకర్లను మోసగించినట్టు ఆరోపించారు. ప్రజలకు పచ్చిబోళ్లు చెప్పిన వారిని ఇప్పుడు మేము నిలదీస్తున్నాం అంటూ ముగించారు శ్రీధర్ బాబు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్యే విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా



పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి భూభారతి అమలు!

### భూభారతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈ నెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి పద్మశ్రీ రామయ్య అని కొనియాడారు. వారి మరణం సమాజానికి తీరని లోటు, కుటుంబ సభ్యులకు సీఎం సంతాపని ప్రకటించారు. పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య ఆత్మకు నివాళి. వారు సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శం అని కొనియాడరు.

## మౌలా -అలీ యార్డ్‌లో రైలు ప్రమాదాలపై దక్షిణ మధ్య రైల్వే, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాల మాక్ డ్రిల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మౌలా –అలీ యార్డ్ వద్ద జరిగిన అసాధారణ సంఘటన కారణంగా మూసివేసిన రైలు బోగీలలో చిక్కుకున్న సుమారు పదిహేను మంది ప్రయాణికులు చిక్కుకున్నారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే, ఆక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ (ఏ.ఆర్.టి.) బృందం స్పందించి వెంటనే ముందుకు సాగింది. అదే సమయంలో, రైల్వే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ సహాయం కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందానికి సమాచారం అందించారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం కూడా సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. రైల్వే, ఎన్.డి.ఆర్. ఎఫ్. బృందాలు రెండూ సహాయక చర్యలు చేపట్టి, చిక్కుకున్న ప్రయాణికులను వారి ప్రత్యేక పరికరాలతో రక్షించాయి.పైన పేర్కొన్న విపత్తు దృశ్యం నిజమైనది కాదు, మౌలా –అలీ యార్డ్‌లో దక్షిణ మధ్య రైల్వే, ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన పూర్తి స్థాయి సాంకేతిక మాక్ డ్రిల్. అత్యవసర పరిస్థితులలో తలెత్తే సవాళ్లను ఎదుర్కోవడానికి సిబ్బంది సామర్థ్యం, అప్రమత్తతను అంచనా వేయడానికి, పెంచడానికి మాక్ డ్రిల్ నిర్వహించబడింది. దక్షిణ మధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ తో పాటు, ఎస్.పి. ఎ. ఆర్. టి (సెల్ఫ్ ప్రొపెల్డ్ యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు) / సికింద్రాబాద్, ఎన్.డి.ఆర్.ఎఫ్. 10 వ బెటాలియన్, షేక్పేట్ బృందం, రైల్వే సివిల్ డిఫెన్స్ బృందం, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, వైద్య బృందం, సిగ్నల్ టెలి కమ్యూనికేషన్స్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, ఆపరేటింగ్ కమర్షియల్ సిబ్బంది, హాస్పిటల్ అంబులెన్స్, ఇతర వాటాదారులతో కలిసి జాతీయ విపత్తు ప్రతిస్పందనకు చెందిన ఇన్స్పెక్టర్ గౌరవ్ యాదవ్ ఆధ్వర్యంలో బోల్తా పడిన / బోల్తా పడిన కోచ్‌ల నుండి ప్రయాణికులను రైల్వే ఏ.ఆర్.టి. (ఆక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్), ఎస్.పి.ఎ.ఆర్.ఎం.వి. (సెల్ఫ్ ప్రొపెల్డ్ యాక్సిడెంట్ రిలీఫ్ మెడికల్ వ్యాన్) బృందాలతో కలిసి మౌలా – అలీ యార్డ్ వద్ద రైలు ప్రమాదంపై సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాయి.విపత్తుల సమయంలో ఉపయోగించడానికి సేకరించిన వివిధ పరికరాల వినియోగాన్ని పరీక్షించడం, సాబర్ సా వంటి కోల్డ్ కటింగ్ పరికరాలు, కిటికీ రాడ్‌లను



కత్తిరించడానికి అబ్రాసివ్ కట్టర్, కోచ్ బాడీ వంటి సాధనాలతో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం కూడా మాక్ డ్రిల్ లక్ష్యం. గాయపడిన ప్రయాణీకులను సులభంగా రక్షించడానికి, ప్రభావిత కోచ్‌ల నుండి వారిని చికిత్స కోసం తరలించడానికి ఇది దోహదపడుతుంది.దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రమణ రెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, సికింద్రాబాద్ డివిజన్ నుండి అన్ని బ్రాంచ్ అధికారులు హాజరై వారి బృందాలతో కలిసి మాక్ డ్రిల్‌ను వీక్షించారు.

## సమస్యల పరిష్కారంలో విఫలమైన సర్కార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ మద్దూర్ సంగ్ 70 వార్షికోత్సవం సందర్భంగా భారత్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ ఏర్పాటు చేసిన డ్రైవర్స్ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజల మీద ప్రేమ లేదని 9 నెలలకే ఈ ప్రభుత్వం గురించి ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. ఈ రాష్ట్రంలో నెలకు 7 వేల కోట్లు అప్పు కడుతున్నారు. సంవత్సరానికి 84 వేల కోట్లు అప్పు కడుతున్నాం అని అన్నారు. ఈ రాష్ట్రంలో అప్పుల్లో కూరుకుపోయింది ఇక నడపలేమని పాలకులు చెప్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు అమలవుతాయా లేదా అని అభద్రతాభావంలో ప్రజలు ఉన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ డబ్బులు సంవత్సరమైనా రావడం లేదు. సర్పంచులకు, కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వడం లేదు. ఆటో డ్రైవర్లు కష్టాలు పోవాలంటే శాశ్వత పరిష్కారం చూపించాలి. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ కొట్లాడే దగ్గర కాదు. సమస్యలు పరిష్కారం చేసే స్థాయిలో ఉంటుందన్నారు.
నరేంద్ర మోదీ గారు 4 లక్షల కోట్లు బడ్జెట్ లో పెట్టి నిరుద్యోగ సమస్యలను తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ముద్ర లోన్లు, నిరుద్యోగులకు లోన్లు సెక్యూరిటీ లేకుండా ఇస్తున్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు. యువశక్తిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలనేది మోడీ గారి ఆశ. ప్రపంచంలో భారతదేశ గౌరవం పెరిగింది. విదేశాల్లో ఉన్న మనవారు నేను భారతీయున్నని గర్వంగా చెప్పుకుంటున్నారు. 8 మంది పార్లమెంట్ సభ్యులు 8 మంది అసెంబ్లీ సభ్యులు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముకోవాలని చూసినప్పుడు ఒక్క ఎకరం కూడా అమ్మనివ్వకుండా భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు చేస్తున్న పోరాటం మీరంతా చూస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న పిచ్చి పనులను చూస్తూ ఊరుకోము. అనేకమంది ఆటో డ్రైవర్లు, ట్రక్ డ్రైవర్ చనిపోయారు. కనీసవేతన చట్టం అమలు, పిఎఫ్, హెల్త్ కార్డులు ఇప్పించడంలో నా వంతు ప్రయత్నం చేస్తాను. డ్రైవర్లు చనిపోతే కనీసం 10 లక్షలు ఆ కుటుంబాలకు అందేలా ఉండాలి. ఆ కుటుంబాలకు ఆ గ్యారంటీ, భరోసా ఇవ్వాలి. అనాథలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. డ్రైవర్స్ ఫోర్స్ చాలా పెద్దది.. కానీ వీరి గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.. మేము అండగా ఉంటామన్నారు.

# కేటీఆర్‌కు కళ్ళు దొబ్బినయ్

- జీహెచ్ ఎంసీ కార్పొరేటర్ లారా...
- ఎంఐఎంను గెలిపిస్తే మీ పని ఖతం
- హిందూ సమాజమంతా ఏకమై మిమ్ముల్ని ఓడించడం తథ్యం
- ఎవరికి ఓటేయాలో మీ డివిజన్ ప్రజలను, ఫ్యామిలీని అడిగి నిర్ణయం తీసుకోండి
- రాజాసింగ్ బీజేపీ కట్టర్ కార్యకర్త
- హిందూ సమాజ సంఘటితం కోసం పోరాడే నాయకుడు
- మేమంతా ఒకటే... మా మధ్య విబేధాల్లేవ్
- పేదలకు ఇచ్చేది ముమ్మాటికీ మోడీ బియ్యమే
- రేషన్‌కు కేంద్రం పైసలు అక్కర్లేదని లేఖ రాసే దమ్ముందా?
- కేటీఆర్...హెచ్‌సీయూ భూముల బ్రోకర్ ఎవరో, అవినీతి సహా ఆధారాలు బయటపెట్టే దమ్ములేదా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు వెళ్లింది ఏబీవీపీ, బీజేపీ నాయకులేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ బ్యూరో ప్రతినిధి:బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లరా... మీరు మళ్లీ వచ్చేసారి కార్పొరేటర్లుగా గెలవాలనుకుంటున్నారు కదా? మీకు ఓట్లేసి గెలిపించేది హిందువులే తప్ప అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం నేతలు కాదనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఒకవేళ జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరు ఎంఐఎం అభ్యర్థికి ఓటేస్తే... హిందు సమాజమంతా ఒక్కటై మిమ్ముల్ని ఓడించడం తథ్యంఅంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని పేర్కొన్నారు. హిందూ ఏక్తా యాత్ర, హనుమాన్ జయంతి సందర్భంగటా హిందూ సమాజమంతా ఏ విధంగా ఏకమవుతుందో ఒక్కసారి గుర్తుంచుకుని ఓటేసే ముందు ఆలోచించుకోవాలని సూచించారు. ఓటేసే ముందు కార్పొరేటర్లంతా తమ తమ డివిజన్ ప్రజలతోపాటు కుటుంబ సభ్యుల మనోభావాలను తెలుసుకుని ఓటేయాలని కోరారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కొద్దిసేపటి క్రితం గోషామహల్ నియోజకవర్గంలోని ఆకాశ్ పురి హనుమాన్ ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆకాశ్ పురి హనుమాన్ టెంపుల్ పవర్ ఫుల్ ఆలయం. గతంలో ఇక్కడికి వచ్చిన. ఇప్పుడు వచ్చిన. ఇక్కడికి వస్తే నా వెంట్రుకలు నిక్కబొడుస్తున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా ఇక్కడికి రావడం జరిగింది. హిందూ సమాజ సంఘటిత శక్తిని ప్రదర్శించేలా చరిత్ర సృష్టించే రాజాసింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో గొప్ప ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఈరోజు పండుగ వాతావరణంలో హనుమాన్ ర్యాలీ నిర్వహిస్తారు. సంఘ విద్రోహ శక్తుల నుండి కాపాడే దైవం హనుమంతుడు. మీ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.బీజేపీ ఎంపీ అనే ఓ బ్రోకర్ ద్వారా హెచ్ సీయూ భూముల అమ్మేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానాలు ఇచ్చారు. కేటీఆర్ కు నిజంగా దమ్ముంటే, ఆధారాలుంటే ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టొచ్చు కదా. దమ్ముంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతికి సంబంధించిన ఆధారాలు ఎందుకు బయటపెట్టలేదు? ఎందుకంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటే.కేటీఆర్ కు కళ్లు దొబ్బినయ్. రేవంత్ రెడ్డి సర్కార్ పై పోరాడుతున్నది బీజేపీయే కదా? 6 గ్యారంటీలపై అడుగడుగునా నిలదీస్తోంది మేమే కదా? హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది మేమే కదా? అసెంబ్లీలో బీఆర్ఎస్ ఏనాడైనా 6 గ్యారంటీలపై కొట్లాడిందా? .. వాకౌట్ చేసిందా? 6 గ్యారంటీల హామీల ఎగవేతపై కాంగ్రెస్ ను నిలదీస్తోంది నేనే. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ.2500లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, 2 లక్షల ఉద్యోగాలపై నిరంతరం మాట్లాడింది, పోరాడింది బీజేపీయే.. కానీ మీరేనాడైనా పోరాడారా? అంతెందుకు హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది ఏబీవీపీ కార్యకర్తలే. మీరు ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప పోరాడారా?అయినా నేను అడుగుతున్నా... మీడియా వాళ్లను పట్టుకుని కేటీఆర్ వాడెవడో పేపరోడు, వీడెవడో టీవోడు ఆ బీజేపోడు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతుంటే జర్నలిస్టులు స్పందించరా? కేటీఆర్ ను ప్రజలు ఓడగొట్టినా ఇంకా అహంకారం తగ్గలేదు. కేసీఆరే ఇంకా అధికారంలో ఉన్నడని అనుకుంటున్నడేమో.. ఆయన అహంకారం దించుతం అని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు.. మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సూచనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వేసవికాలం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన వసతులపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. రోగులు, వారితో వచ్చే సహాయకులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పనిచేయని ఏసీలు, కూలర్లకు దాతల సహకారంతో మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు.
అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున.. ఫైర్ స్టేషన్లతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. వడదెబ్బ విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు.

### అకాల వర్షాలు,వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు

## రూ 20,000 పరిహారం ఇవ్వాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత 20 రోజుల నుండి అకాల వర్షాలు, వడగండ్ల వల్ల వేలాది ఎకరాల పంటలు దెబ్బ తిన్నాయి. వెంటనే వివరాలు సేకరించి నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు ఎకరాకు రూ 20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ 40,000 పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. యాసంగి పంటలు కోతకు వచ్చే తరుణంలో 20 రోజుల నుండి దఫ దఫాలుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వర్షం వల్ల పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నష్టం జరిగింది. మొక్కజొన్న, కోతకు వచ్చిన వరి, మామిడి, కొబ్బరి, బొప్పాయి,కూరగాయలు, చెరుకు తదితర పంటలు దెబ్బతిన్నాయి. పిడుగులు పడి మరణించారు. గొర్రెలు, మేకలు, పశువులకు కూడా నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల మార్కెట్కు తెచ్చిన దాన్యం తడిసి నష్టం జరిగింది. ఈ వానాకాలంలో 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బ తిన్నాయి. ఎకరాకు రూ.10,000లు పరిహారం ఇస్తానన్న ప్రభుత్వం 1.5 లక్ష ల ఎకరాలకు రూ. 15.80 కోట్లు మాత్రమే నామమాత్రం సహాయం చేసింది. రైతులకు పెట్టిన పెట్టుబడిలో మూడవ వంతుకూడా రాలేదు. మరల యాసంగిలో వడగండ్ల వర్షం వల్ల భద్రాద్రి కొత్తగూడెం, ములుగు,ఉమ్మడి మహబూబ్ నగర్,అదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని ప్రాథమిక అంచనాగా 20 వేల ఎకరాలు మాత్రమే నష్టం జరిగిందని అంటున్నారు. కొన్ని చోట్ల పంటలు చేతికి రాకుండా పోవడమే కాక, 50 శాతం పంటలు దెబ్బతిన్న పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో యేటా రైతులు వేల కోట్లు నష్టపోతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని ప్రారంభించలేదు. కేంద్ర పిఎమ్ ఫసల్భీమాలో చేరినప్పటికీ ప్రీమియం చెల్లించక పోవడంతో రైతులకు పరిహారం రాదు. అందువల్ల యాసంగిలో జరిగిన పంట నష్టాల వివరాలకు సేకరించి, పూర్తి పరిహారాన్ని రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నది. రానున్న రోజుల్లో వర్షాలు పడే పరిస్థితి ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. అందువల్ల ముందు జాగ్రత్త చర్యగా రైతులకు సలహాలు, సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

# ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా.. పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ సామాజిక కార్యకర్త, జీవితమంతా మొక్కలు నాటేందుకే గడిపిన ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య(85) ఇక లేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువజామున గుండెపోటుతో కన్నుమూశారు. కోటికి పైగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో రామయ్య చేసిన కృషికిగానూ కేంద్ర ప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ పురస్కారం ఇచ్చి సత్కరించింది. దరిపల్లి రామయ్య స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం. ఇక్కడే ఐదో తరగతి దాకా చదువుకున్నారు కూడా. ఆ సమయంలో మల్లేశం సర్ చెప్పిన మొక్కల పెంపకం పాఠాలు రామయ్యను బాగా ప్రభావితం చేశాయి. ఆపై పంటపొలాల కోసం చిన్నతనంలోనే రెడ్డిపల్లికి రామయ్య కుటుంబం మకాం మార్చింది. మల్లేశం సర్ పాఠాల స్ఫూర్తితో తన ఇంటిలోని 40 కుంటల స్థలంలో ఇల్లు పోను మిగతా జాగలో చెట్లు నాటి వాటిని ప్రాణప్రదంగా పెంచారు. అక్కడి నుంచి.. దశాబ్దాలపాటు రోడ్ల పక్కన ఖాళీ స్థలం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ స్థలాలు, దేవాలయాలు.. ఇలా ఒకటేమిటి ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం రామయ్యకు నిత్యకృత్యమైంది. వృత్తిరీత్యా కుండలు చేస్తూ, పాలు అమ్ముతూ ప్రవృత్తి రీత్యా వనపెంపకానికి అవిశ్రాంతంగా కృషి చేశారాయన. మనవళ్లకు మొక్కల పేర్లు!
వనజీవి రామయ్యకు భార్య జానకమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. విశేషం ఏంటంటే.. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టాడు. ఒకామె పేరు చందనపుష్ప. ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు వనజీవి రామయ్య.
అలసిపోని వనజీవి
ఆయన యువతరం నుంచి నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా దర్శనమిస్తున్నాయి. ఎండకాలం వచ్చిందంటే రామయ్య అడవుల్లోనే ఎక్కువ సమయం గడుపుతుంటారు. వయసు మీదపడుతున్నా కూడా అడవుల వెంట తిరుగుతూ వివిధ



రకాల విత్తనాలను సేకరించేవారు. వాటన్నింటిని బస్తాల్లో నింపి ఇంటి దగ్గర నిల్వచేసేవారు. అందులో ఎవరికీ తెలియని చెట్ల విత్తనాలే ఎక్కువగా ఉండేవి. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటే కార్యక్రమంలో మునిగిపోయేవారు. తాను మొక్కలను పెంచడం మాత్రమే కాదు.. పదిమందికి విత్తనాలు పంచి పెంచమని సూచించారు. బంధువుల ఇళ్ళలో పెళ్ళిళ్ళకు వెళ్ళినా సరే మొక్కలను, విత్తనాలను బహుమతులుగా ఇచ్చి పెంచమని ప్రోత్సహించే వారు. ఆ మధ్య ఆయనకు ఓ యాక్సిడెంట్ అయ్యింది. ఆ వాహనదారుడిని శిక్షించే బదులు అతనితో వంద మొక్కలు నాటించాలని పోలీసులను ఆయన కోరారు. అలాగే.. రైతు బంధు, దళిత బంధులాగా హరిత బంధు కూడా ఇప్పించాలంటూ బీఆర్ఎస్ హయాంలో ఆయన ఓ విజ్ఞప్తి కూడా చేశారు. సీఎం రేవంత్ సహా ప్రముఖుల సంతాపం పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య గారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తి పద్మశ్రీ రామయ్య గారు. వారి మరణం సమాజానికి తీరని లోటు, కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి.పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య గారి ఆత్మకు నివాళి. వారు సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శం అని ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రచార సాధనాలు ప్లాస్టిక్ డబ్బాలు, విరిగిపోయిన కుర్చీలు, ప్లాస్టిక్ కుండలు, రింగులు.. ఇలా ఆయన తన హరితహారం ప్రచారానికి సాధనాలుగా ఉపయోగించుకోనంటూ వస్తువు లేదు. వాటికి తన సొంత డబ్బులతో రంగులు అద్ది.. అక్షరాలు రాసి తలకు ధరించేవారు. అలా.. తను ఎక్కడికి వెళ్లనా మొక్కల పెంపకంపై అవగాహన కలిగించడం ఆయనకంటూ దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెట్టింది. ఎక్కడ ఏ కార్యక్రమాలు జరిగినా వృక్షోరక్షతి రక్షిత అని రాసివున్న ప్లకార్డులను తగిలించుకుని ప్రచారం చేసేవారాయన. అడిగిందే ఆలస్యం.. 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా వివరించేవారాయన.
అవార్డులు, పాఠంగా రామయ్య జీవితం
కోటికి పైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి.
2005 సంవత్సరానికి సెంటర్ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి వనమిత్ర అవార్డు ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు దక్కింది. సాక్షి మీడియా సంస్థ సైతం ఆయన సేవలకుగానూ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. ఇక మహారాష్ట్ర ప్రభుత్వం వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. మరోవైపు.. తెలంగాణ 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో వనజీవి కృషిని పాఠ్యాంశంగా పిల్లలకు బోధిస్తున్నారు.

# పూలే సినిమాపై ఎందుకు అసహనం?

భారత్ లో సినిమాలపై నిర్బంధం పెరిగిపోతూనే ఉంది. తాజాగా సంతోష్ సినిమాను బ్యాన్ చేసారు. ఇప్పుడు పూలేసినిమాను కూడా నిషేదించారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే మరియు సావిత్రిబాయి పూలే దంపతులు భారతీయ సమాజంలో సంస్కరణల వునాది వేయించిన మహనీయులు. వారి జీవితాలు, వారి పోరాటాలు, వారి ఆశయాలు భారతీయ సమాజంలో మార్పును తీసుకువచ్చాయి. ఆ దంపతుల జీవితం ఆధారంగా తీసిన సినిమానే పూలే. జ్యోతిరావ్ పూలే 1827లో మహారాష్ట్రలో జన్మించారు. ఆయన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన బాల్యవివాహం, కులవివక్ష, మతపరమైన అణచివేత వంటి సామాజిక అన్యాయాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన రచించిన 'గులామ్ గిరి ' పుస్తకం బ్రాహ్మణవాదాన్ని, వర్ణవ్యవస్థను, శూద్రుల పీడనను తీవ్రంగా విమర్శించింది. ఈ పుస్తకం సమాజంలో చర్చలకు, చైతన్యానికి కారణమైంది.

సావిత్రిబాయి పూలే 1831లో నైగావన్లో జన్మించారు. ఆమెను 9 సంవత్సరాల వయస్సులో జ్యోతిరావ్ పూలే వివాహం చేసుకున్నారు. ఆమె భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రసిద్ధి చెందారు. 1848లో పూణేలో బాలికల పాఠశాలను స్థాపించి, మహిళా విద్యా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఆమె రచించిన 'పూలే' కావ్యం మహిళా సాధికారతకు, సమానత్వానికి ప్రేరణగా నిలిచింది.

పూలే దంపతులు కులవివక్ష, మతపరమైన అణచివేత, బాల్యవివాహం, సతిసహగమనం వంటి అన్యాయాలను తీవ్రంగా వ్యతిరేకించారు. సావిత్రిబాయి పూలే 1852లో మహిళా సేవా మండల్ను స్థాపించి, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారు. ఆమె 1863లో భ్రూణ హత్యలను నివారించడానికి ఒక సంస్థను స్థాపించి ,కృషి చేశారు. పూలే దంపతులు వితంతువుల పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు. వారు సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడారు.

ఇప్పుడు సినిమా విషయానికి వస్తే, బాలీవుడ్ నటులు ప్రతీక్ గాంధీ, పత్రలేఖ నటించిన 'పూలే' సినిమా విడుదల వాయిదా పడింది. ఈ చిత్రం ఏప్రిల్ 11, 2025న విడుదల కావాల్సి ఉండగా, ఇప్పుడు ఏప్రిల్ చివరి వరకు వాయిదా వేశారు.

అనంత్ నారాయణ్ మహాదేవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జీ స్టూడియోస్ బ్యానర్పై ప్రణయ్ చోక్షి, జగదీష్ పటేల్, రితేష్ కుదేచా, అనుయా చౌహాన్ కుదేచా, సునీల్ జైన్ తదితరులు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ మూవీ విడుదల వాయిదా పడింది. ఈ మూవీకి బ్రాహ్మణ సమాజం నుంచి వ్యతిరేకత రావడంతో మూవీ విడుదలను వాయిదా వేశారు మేకర్స్.

ఈ సినిమా బ్రాహ్మణ సమాజాన్ని తప్పుగా చూపిస్తుందని.. కులవాదాన్ని ప్రోత్సహిస్తుందని బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆనంద్ దవేతో పాటు పలు బ్రాహ్మణ సంఘాలు ఆరోపించాయి. ఇదే కాకుండా సెన్సార్ బోర్డు కూడా కుల సంబంధిత పదాలను తొలగించాలని సూచించింది. అయితే ఈ చిత్ర దర్శకుడు అనంత్ మహదేవన్ ఈ ఆరోపణలను ఖండిస్తూ, సినిమా చారిత్రక వాస్తవాల ఆధారంగా రూపొందిందని, ఎటువంటి అజెండా లేదని వెల్లడించారు.

దేశంలోని మనుషులంతా సమానత్వంతో జీవించాలని ఆకాంక్షించి వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా.. దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతి, మహిళల హక్కుల కోసం జ్యోతిబా పూలే చేసిన పోరాటం ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఈ మధ్యే విడుదల అయిన చావాసినిమా వల్ల నాగపూర్ లో ఔరంగజేబ్ సమాధి తొలగించాలని చేసిన గొడవలు,పోలీసులు కూడాగాయపడటం, ముఖ్యమంత్రి కూడా దీని గురించి వ్యాఖ్యానించడంతో చారిత్రిక సినిమాలు సమాజం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్న వైనం స్పష్టమవుతుంది. చరిత్ర ఆధారంగా తీసే సినిమాల్లో వాస్తవాలు ఉన్నా, ఏదైనా వర్గం తమకు అనుకూలంగా లేని విషయాల పట్ల అసహనాన్ని చూపిస్తూ, సినిమా స్వేచ్ఛకు ఆటంకం కలిగే విధంగా ప్రవర్తిస్తూ ఉంది. ఇప్పుడు పూలేసినిమా పూలే దంపతుల జీవిత ఆధారంగా తీసినప్పటికీ,దానిలో ఉండే విషయాలను తట్టుకునే శక్తి లేని వారు ఈ రకంగా స్పందించడం ఊహించినదే.

చలనచిత్రాలు సమాజంలో సాంస్కృతిక మార్పులు, చర్చలు, చైతన్యానికి మార్గదర్శకంగా ఉంటాయి. చారిత్రక చిత్రాలు గతాన్ని, సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అయితే, కొన్ని సందర్భాల్లో ఈ చిత్రాలు వివాదాలకు దారితీస్తాయి. ఉదాహరణకు, 'పద్మావత్' చిత్రంపై రాజపుత్ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ చిత్రాన్ని కొన్ని రాష్ట్రాలు నిషేధించాయి. కానీ, సుప్రీంకోర్టు ఈ నిషేధాన్ని రద్దు చేసింది, ఎందుకంటే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రాన్ని సర్టిఫై చేసింది. సినిమా కళా స్వేచ్ఛను ప్రతిబింబిస్తుంది. నిషేధాలు కళాకారుల సృజనాత్మకతను నిరోధిస్తాయి. దర్శకులు తమ దృక్కోణాన్ని, భావాలను చిత్రాల ద్వారా వ్యక్తం చేస్తారు. నిషేధాలు ఈ స్వేచ్ఛను హరించేస్తాయి. ఉదాహరణకు, 'ఆరక్షణ' చిత్రాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది. సుప్రీంకోర్టు ఈ నిషేధాన్ని రద్దు చేసింది, ఎందుకంటే సిబిఎఫ్ సి ఈ చిత్రాన్ని సర్టిఫై చేసింది. భారత రాజ్యాంగం ప్రకారం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ హక్కులు ప్రాథమిక హక్కులు. నిషేధాలు ఈ హక్కులను ఉల్లంఘిస్తాయి. సినిమా ప్రజలలో చర్చలకు, వివాదాలకు మార్గం కల్పిస్తుంది. రాజ్యాంగం ప్రకారం, అభిప్రాయ వ్యక్తీకరణ హక్కు పరిమితులు ఉన్నప్పటికీ, ఈ హక్కులను హరించడం అన్యాయమైంది అని సుప్రీమ్ కోర్ట్ పేర్కొనడం గమనార్హం.

ఇక ఈ నిషేధాలు చిత్రాల విడుదలను ఆలస్యపరుస్తాయి. ఈ ఆలస్యాలు మార్కెటింగ్ వ్యూహాలను, బాక్సాఫీస్ ఆదాయాలను ప్రభావితం చేస్తాయి. నిషేధాల కారణంగా పెట్టుబడులు తగ్గిపోతాయి. ఉదాహరణకు, 'పద్మావత్' చిత్రంపై వివాదం కారణంగా విడుదల ఆలస్యమైంది, ఇది ఆర్థిక నష్టాలకు దారితీసింది. ఈ నిషేదాలు చూస్తూ ఉంటె ఇంకా సమాజం కుల సమానత్వం సాధించిన దిశలో పయనించలేదేమో అనిపిస్తూ ఉంది. సినిమా స్వేచ్ఛ మీద ఎప్పటికప్పుడు ఉక్కుపాదం మోపుతూ ఉంటే, ఇక చరిత్ర ఎప్పటికి ఒక కోణంలోనే మిగిలిపోతుంది.ఆ కోణం బలవంతులను మెప్పించే కోణం కావచ్చు కానీ పూర్తి సత్యం అయితే కాదు.సత్యాన్ని అంగికరించి ,ఆమోదించే ప్రజాస్వామ్య నిర్మాణం రావాలని కోరుకోవడం తప్ప ఈ పరిస్థితుల్లో చేసేది ఏముంది?

**తేజశ్వి, –హైదరాబాద్**

# ఏప్రిల్ 18న డియర్ ఉమ




తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్లో భాగంగా ఈ మూవీ ట్రైలర్ను రిలీజ్ చేశారు.డియర్ ఉమ ట్రైలర్ను గమనిస్తే.. సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్సులు, చివర్లో కార్పోరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం.. సుమయ రెడ్డి మాట్లాడుతూ★ .. ఓ మంచి కంటెంట్ను ఆడియెన్స్కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలా ఇష్టం. రధన్ చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారు అని అన్నారు.

# విశ్వంభర భక్తితో నిండిన ఫస్ట్ సింగిల్



మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ బ్యానర్పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామ ను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి. ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్ తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ జై శ్రీ రామ్ అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది.

శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతునిని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్ లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'కి అద్భుతమైన రెస్పాన్స్



హీరో ప్రదీప్ మాచిరాజు లేటెస్ట్ లాఫ్టర్ బ్లాక్ బస్టర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్టైనర్లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు అలరించి సినిమా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఏప్రిల్ 11 మా జీవితంలో మర్చిపోలేని రోజు. మా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రేక్షకులు చూసిన రోజిది. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేం వరకు ప్రేక్షకుల పెదవులపై నవ్వు ఉంటుందని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్ ని నిలబెట్టుకున్నాం. మీరు ఈ సినిమా చూస్తామని ప్రామిస్ చేశారు. మీ ప్రామిస్ నిలబెట్టుకుంటున్నందుకు థాంక్యూ సో మచ్. మైత్రి శశి మా టీం కి బిగ్గెస్ట్ స్ట్రెంత్. మా బ్యానర్ లో ఫస్ట్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో రిలీజ్ కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ప్రీమియర్స్ నుంచి సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఆడియన్స్ థియేటర్స్ లో నవ్వుతుంటే మా కడుపు నిండిపోయింది. థియేటర్స్ నుంచి బయటికి వస్తున్న ప్రతి ఒక్కరు ఫేస్ లో స్మైల్ ఉంది. ఇంత మంచి కథని తీసుకొచ్చిన మా డైరెక్టర్ నితిన్ భరత్ కి థాంక్యూ. ఇది బ్యూటిఫుల్ జర్నీ. మమ్మల్ని నమ్మి థియేటర్స్ కొచ్చి సినిమాని ఎంజాయ్ చేస్తున్న ప్రేక్షకులకు థాంక్యూ సో మచ్. సత్య శ్రీను ఈ సినిమాని వారి భుజాల మీద వేసుకుని నడిపించారు. ఆడియన్స్ ఇంతలా నవ్వుతున్నారంటే దానికి ముఖ్య కారణం సత్య అండ్ శ్రీను వాళ్ళు పెట్టిన ఇంట్రెస్ట్ ఎనర్జీ. సత్యతో త్రూ అవుట్ సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. బ్రహ్మానందంకి ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా తక్కువే. మేము అడగగానే చాలా పెద్ద మనసుతో ఆయన ఒప్పుకుని సినిమా చేశారు. ఆయన ఎంట్రీతో థియేటర్ దద్దరిల్లింది. ఆయన కాంట్రిబ్యూషన్ సినిమాని ఎక్కడికో తీసుకెళ్లింది. బ్రహ్మాజీ పాన్ ఇండియా ప్రభాకర్ గా అదరగొట్టారు. అలాగే మా బావకి పాత్రలో చేసిన వెన్నెల కిషోర్ కి థాంక్యు.

# పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్న పురుష




కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్గా పురుష: అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహుర్తానికి వడ్డవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.మళ్లీ రావా , జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధితో భేటీ



ప్రముఖ నిర్మాత, టిఎస్ఎఫ్డిసి చైర్మన్ శ్రీ దిల్ రాజు గారు, నిర్మాత హర్షిత్ రెడ్డి గారు కలిసి ఇటీవల హైదరాబాద్లో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ బృందంలో డిప్యూటీ కాన్సుల్ జనరల్ స్టీవెన్ కానోలీ, వైస్ కాన్సుల్ హారియట్ వైట్, స్టెఫీ చెరియన్ ఉన్నారు. భారత్–ఆస్ట్రేలియా మధ్య, ముఖ్యంగా సినిమా, సాంస్కృతిక రంగాల్లో సంబంధాలను ఎలా మరింత పటిష్టం చేసుకోవాలనే దానిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఇరు దేశాల మధ్య సినిమా సహ నిర్మాణాలు , సాంస్కృతిక కార్యక్రమాలు, నటీనటులు, సాంకేతిక నిపుణుల మారకము వంటి పలు కీలక అంశాలపై మాట్లాడుకున్నారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగరంపైనా, తెలుగు సినిమాపైనా ఆస్ట్రేలియా ప్రతినిధులు ఎంతో ఆసక్తి, ఉత్సాహం చూపించారు. ఈ చర్చల ద్వారా ఇరు దేశాల సృజనాత్మక రంగాల మధ్య బంధం మరింత బలపడుతుందని, ఆస్ట్రేలియాలో తెలుగు సినిమాకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఇరు పక్షాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# 25న సారంగపాణి జాతకం

హీరో ప్రియదర్శి, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా సారంగపాణి జాతకం. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది . యూత్ ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25 న సమ్మర్ కూల్ స్పెషల్ గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమా తో నెరవేరింది. ఫస్ట్ కాపీ తో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25 న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా 'సారంగ పాణి జాతకం థియేటర్ల లో విడుదల కానుంది. నిజానికి 18 న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు , మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. బలగం , 35, కోర్టు సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్టైన్ చేస్తారాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ 'నాని జెంటిల్మన్' . ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్బాబుతో 'సమ్మోహనం' . ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను సారంగపాణి జాతకం కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. అని తెలిపారు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**